1
నవతెలంగాణ
నడుస్తున్న తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 25 జనవరి 2024 | www.navatelangana.com

కొండపోచమ్మ ఆలయం వద్ద అధికారుల చేతివాటం



నవతెలంగాణ జగదేవపూర్

ప్రతి ఏటా లక్షలాది మంది తరలి వచ్చి కొండపోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకుంటుంటే... ఇక్కడి అధికారులు చేతివాటం ప్రదర్శించి సొమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కొండపోచమ్మ ఆలయ వద్ద వ్యాపారాలు నిర్వహించడానికి టెండర్లు వేసి వచ్చిన సొమ్మును దేవాదాయ శాఖలో జమ చేయాలి. ఓ వ్యక్తి ఆలయ అధికారులతో కుమ్మక్కై ఎలాంటి అనుమతులు లేకుండా ఆలయ ముందు భాగంలో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్నాడు. పూలదండలు అధిక ధరలకు అమ్ముతూ భక్తులను ఇబ్బంది పెడుతూ సొమ్ము చేసుకుంటుంటే స్థానికులు ప్రశ్నించారు. తనకు అనుమతులు ఉన్నాయని బుకాయించాడు. అనుమతి పత్రాలు ఇవ్వాలని భక్తులు కోరడంతో నోరెల్లబెట్టాడు. అధికారులకు రుసుం చెల్లించిన తరువాతనే దుకాణం ఏర్పాటు చేసుకున్నానని ఆ వ్యక్తి భక్తులకు వివరించాడు. అధికారులు మాత్రం తనకు రసీదు ఇవ్వలేదని తెలిపాడు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అదనపు కలెక్టర్ ఎనీమియా ముక్త్ భారత్ పథకంలో భాగంగా 8 నుండి 12 తరగతి విద్యార్థినులకు హిమోగ్లోబిన్ శాతం నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులు రక్తహీనతపై అవగాహన పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ చైల్డ్ హెల్త్ డాక్టర్ విజయ రాణి, జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామ్ గోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అక్కన్నపేట తహసీల్‌లో పహాణీల దందా

- ఒకే సర్వేనెంబర్‌పై రెండు పహాణీలు
- ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సృష్టి
- పేదలకు అన్యాయం
- భూ అక్రమార్కులకు న్యాయం చేస్తున్న వైనం



నవతెలంగాణ-అక్కన్నపేట

భూ సమస్యలు అనగానే పేదలకు గుర్తుకు వచ్చేది తహసీల్దార్ కార్యాలయం. అలాంటి తహసీల్దార్ కార్యాలయంలో పేదలకు న్యాయం చేయాల్సింది పోయి కొందరు అధికారులు భూ అక్రమార్కులకు అండగా ఉంటూ దొంగ పహాణీలు సృష్టించి భూమి పట్టాకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపుతోంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. అక్కన్నపేట మండలం గౌరవెల్లి శివారు ప్రాంతంలో ఉన్న 464 సర్వే నెంబర్‌లోని కొంత భూమిపై అక్రమార్కుల కన్ను పడింది. పేదలకు చెందిన ఆ భూమిని కొందరు కబ్జా చేసినట్టు తెలుస్తోంది. ఈ భూమికి సంబంధించిన వ్యక్తులు అక్కడికి వెళ్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని, వీరికి అక్కన్నపేట తహసీల్దార్ కార్యాలయంలోని కొందరు అధికారులు అండగా నిలుస్తున్నారని సమాచారం. దాదాపు 8 ఎకరాల భూమి చదును చేసి, అధికారుల సహకారంతో 2012-2013 సంవత్సరానికి సంబంధించిన పహాణీలు పూర్తిగా మార్చేసి పట్టా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఈ భూమికి సంబంధించిన అస్సలు వ్యక్తులు తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. ఈ సమస్యపై కలెక్టర్, ఆర్డీవో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

చివరి శ్వాస వరకు కేసీఆర్ వెన్నంటే..

- అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డిని కలిస్తే తప్పేంటి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



నవ తెలంగాణ - పటాన్ చెరు

తన ఖంఠంలో ప్రాణం ఉన్నంత వరకు కేసీఆర్ వెంటే నడుస్తామని, కేసీఆర్ ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించానని, నమ్ముకున్న ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎన్నిసార్లైనా కలుస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదులోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సహచర శాసనసభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల నమ్మకంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించానని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం కల్పిద్దామని ప్రజలు అధికారం కట్టబెట్టారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం జారీ చేసిన జీవోల అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలప్పుడు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్


ప్రకృతి వైపరీత్యాలప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట పదవ బెటాలియన్ బృందం మాక్ డ్రిల్ ప్రాక్టికల్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, పరిశ్రమలు, కర్మాగారాలు, భూగర్భ గనులలో ప్రమాదాలు, టెర్రరిస్టుల అటాక్ అప్పుడు ప్రజలను రక్షిస్తున్న విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో 10 వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ అడిషనల్ ఎస్పీ దామోదర్ సింగ్, ఇన్స్పెక్టర్. గౌతమ్ కుమార్. సబ్ ఇన్స్పెక్టర్ సుధీర్, పీ. నవీన్. కే. నవీన్న గేష్ బట్టం, సందీప్ రావత్, స్వామీ మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ టీం మెంబర్ పాల్గొన్నారు.

శ్రీధర్ గుప్తా ఆస్తుల రికవరీకి ఆదేశం

నవతెలంగాణ - మెదక్

సీఎంఆర్ బియ్యం డెలివరీలో అవినీతికి పాల్పడిన మిల్లర్ల యజమాని శ్రీధర్ గుప్తా ఆస్తులను రికవరీ చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. 2001-22, 2022-23 సంవత్సరానికి ఖరీఫ్, రబీ సీజన్ లో కస్టం మిల్డ్ రైస్ డెలివరీకి సంబందించి రూ. 47,17,36,86 లను 23-01-2024 నాటికి గడువు ముగిసినప్పటికీ చెల్లించకపోవడం వలన మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రాంతంలోని శ్రీపాద ఇండస్ట్రీస్, కాగజ్ మద్దూరు శ్రీ శివ సాయి ఇండస్ట్రీస్, పెద్దచింతకుంట శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీస్ పైడి శ్రీధర్ గుప్తకు సంబంధించిన ఆస్తులు తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం1864 (ఆర్ఆర్ ఆక్ట్) కింద జప్తు చేయుటకు నోటీసులు జారీ చేశామని తెలిపారు.

అప్రమత్తత, స్వీయ చైతన్యమే బాలికలకు రక్ష



నవ తెలంగాణ మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గర్ల్స్ సేఫ్టీ క్లబ్, హెూప్, యూత్ ఫర్ బెట్టర్ సొసైటి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం 'బాలిక భద్రత- సైబర్ భద్రత" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెూప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ బాలికలు నిత్యం అప్రమత్తంగా ఉంటూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను, వ్యక్తులను నిశితంగా గమనిస్తూ ఉండాలన్నారు. ప్రమాదకరమైన పరిసరాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా దాడికి ప్రయత్నించినప్పుడు ఆత్మ విశ్వాసంతో ఎదుర్కోవడానికి అవసరమైన మెలకువలు నేర్పించారు. యూత్ ఫర్ బెట్టర్ సొసైటి ప్రతినిధి సి. హెచ్. నరేశ్ మాట్లాడుతూ బాలికలు సామాజిక మాధ్యమాల ద్వారా మాట్లాడే అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉంటూ సైబర్ మోసల నుండి తమనుతాము కాపాడుకొనే చైతన్యాన్ని కలిగి ఉండాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.కె.హుస్సైన్ మాట్లాడుతూ బాలికల ఆత్మ రక్షణకు అవసరమైన నైపుణ్యాలను కళాశాలలో నేర్పిస్తామన్నారు. కార్యక్రమంలో గర్ల్స్ సేఫ్టీ క్లబ్ కన్వీనర్ మ అన్నపూర్ణ మహిళలు వివిధ ప్రదేశాలలో ఎదుర్కుంటున్న సమస్యలను వివరిస్తూ విధ్యా చైతన్యం తో పాటు వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడ్డనికి అవసరమైన నైపుణ్యాలను ప్రతి మహిళా మెరుగుపరుచు కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు డా. దినకర్, సుధారా ణి, హరిత, మౌనిక, అంజయ్య, ది యూత్ ఫర్ బెటర్ సొసైటీ ప్రతినిదులు నరేష్, ముక్తార్, శివ, రంజిత్, భూషణ్ పాల్గొన్నారు.

కెనాల్ కోసం భూసేకరణపై సమీక్ష



నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గౌరవెల్లి రిజర్వాయర్ డిస్ట్రిబ్యూషన్ కెనాల్ కోసం భూసేకరణ ప్రక్రియ గురించి ఇరిగేషన్, సర్వే ల్యాండ్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ బుధవారం సమీక్షించారు. సమావేశంలో హుస్నాబాద్ ఆర్డీఓ బెన్ షాలం, ఎడి సర్వే ల్యాండ్ వినయ్ కుమార్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలిచ్చేరా!

- ఎదురు చూస్తున్న పెంపకందార్లు
- గొర్రెలైనా లేదంటే వాటా ధనమైనా ఇవ్వండీ
- రెండో విడతలో కొద్దిమందికే గొర్రెల పంపిణీ
- మిగిలిపోయిన లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలనే డిమాండ్
- సబ్సిడీ గొర్రెల పథకం అమల్లో అస్పష్టత
- పెంపకందార్లందరికీ గొర్రెలివ్వాలి: శ్రీహరి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సబ్సిడీ గొర్రెలిచ్చేరా..! గత ప్రభుత్వం అమలు చేసిన సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం అమలవుతుందా..? మరేమైన మార్పులు చేస్తారా..? అనేది స్పష్టత లేదంటున్నారు. రెండో విడతలో లబ్ధిదారులు వాటా ధనం చెల్లించారు. తీరా గొర్రెల్ని అందించే సమయంలో ఎన్నికలొచ్చాయి. దీంతో గొర్రెల పంపిణీ జరగలేదు. ఎన్నికల తర్వాతైనా గొర్రెలిస్తారనుకుంటే ప్రభుత్వం మారింది. దీంతో తమకు గొర్రెలైనా పంపిణీ చేయండీ లేదంటే తాము చెల్లించిన వాటాధనమైనా తిరిగివ్వండీ అంటూ గొర్రెల పెంపకందార్లు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వం గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేసింది. రాష్ట్రంలో మాంసానికి మంచి డిమాండ్ ఉండడంతో గొర్ల పెంపకం ద్వారా ఆధాయం పెంచేందుకు వీలుంది. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతటా గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాల్లోని సభ్యులందరికీ సబ్సిడీపై గొర్రెల్ని పంపిణీ చేస్తామని చెప్పి పథకాన్ని అమలు చేసింది. మొదటి దశలో సగం మంది సభ్యులకు రెండో దశతో మిగతా సభ్యులకు గొర్రెల్ని అందించాలని అప్పట్లో లాటరీ పద్దతిలో 50 శాతం లబ్ధిదారుల్ని ఎంపిక చేశారు. మొదటి దశలో ఎంపికైన లబ్ధిదారులు తమ వాటా ధనాన్ని చెల్లించడంతో వాళ్లందరికీ సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేశారు. రెండో దశలో కూడా గుర్తించిన లబ్ధిదారులకు గొర్రెల్ని పంపిణీ చేస్తామని చెప్పడంతో వాళ్లంతా కూడా తమ వాటా ధనాన్ని చెల్లించారు. రెండో దశలో కొందరికి గొర్రెల్ని పంపిణీ చేశారు. తర్వాత అసెంబ్లీ ఎన్నికలొచ్చే సరికి పథకం అమలు ఆగిపోయింది. వాళ్లంతా తమకు గొర్రెల్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రెండో విడత లబ్ధిదారుల ఎదురు చూపు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రెండో విడతలో గొర్రెల పంపిణీ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 522 గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలున్నాయి. వీటిల్లో 30890 మంది సభ్యులున్నారు. వీరిలో మొదటి దశలో 19203 మంది పెంపకందార్లకు సబ్సిడీపై గొర్రెలిచ్చారు. రెండో దశలో 10331 మంది పెంపకందార్లు ఈలాట్‌లో నమోదై ఉన్నారు. వీళ్లంతా తమ వాటాధనం రూ.43750 చొప్పున డిడి రూపంలో చెల్లించారు. యూనిట్ విలువ రూ.175000లకు గాను లబ్ధిదారుని వాటా ధనం రూ.43750 పోగా మిగతా రూ.131250తో 21 గొర్రెల్ని కొనుగోలు చేసి పెంపకందార్లకు పంపిణీ చేయాల్సి ఉంది. ఈలాట్‌లో నమోదైన లబ్ధిదారుల్లో కేవలం 1422 మందికి మాత్రమే సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేశారు. ఇంకా 8909 మంది లబ్ధిదారులు వాటా ధనం చెల్లించి గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారు. మెదక్ జిల్లాలో 27416 మంది గొర్రెల పెంపకందార్లున్నారు. వీరిలో మొదటి దశలో 20182 మందికి సబ్సిడీ గొర్రెల్ని పంపిణీ చేయాల్సి ఉంది. కానీ..! 12998 మందికి మాత్రమే రూ.127 కోట్ల వ్యయంతో సబ్సిడీ గొర్రెలిచ్చారు. రెండో దశలో లబ్ధిదారులు 7184 మందికి సబ్సిడీ గొర్రెలివ్వాల్సి ఉంది. 2584 మంది వాటా ధనం కింద రూ.43750 చొప్పున చెల్లించారు. వీరిలో 652 మందికి మాత్రమే సబ్సిడీ గొర్రెలిచ్చారు. సిద్దిపేట జిల్లాలోనూ రెండో దశలో 16864 మందికి సబ్సిడీ గొర్రెలివ్వాల్సి ఉండగా వీరిలో కేవలం 2 వేల మందికి మాత్రమే ఇచ్చారు. మిగతా వాళ్లల్లో చాలా మంది వాటా ధనం చెల్లించి సబ్సిడీ గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారు.

లబ్ధిదారులందరికీ గొర్రెలివ్వాలి: శ్రీహరి, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షులు

రాష్ట్రంలో మిగిలిపోయిన లబ్ధిదారులందరికీ సబ్సిడీ గొర్రెలివ్వాలి. ఇప్పటికే గత ప్రభుత్వం లబ్ధిదారులకు సబ్సిడీ గొర్రెలిచ్చింది. రెండో దశలో ఆగిపోయిన లబ్ధిదారులకు కూడా వెంటనే సబ్సిడీపై గొర్రెల్ని పంపిణీ చేయాలి. రాష్ట్రంలో లక్షలాది మంది లబ్ధిదారులు వాటా ధనం కింద డబ్బులు చెల్లించారు. వారంతా కూడా గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో గొర్రెల పెంపకానికి ప్రాధాన్యత ఉన్నందున గొల్ల, కురుమలకు సబ్సిడీ గొర్రెల పథకాన్ని కొనసాగించాలి. సబ్సిడీ గొర్రెలివ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తాం. ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

ప్రభుత్వ మార్గదర్శకాలను బట్టి అమలు
వసంతకుమారి, జేడీ

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గొర్రెల పంపిణీ పథకం కొనసాగుద్ది. రెండో దశలో చాలా మంది లబ్ధిదారులకు గొర్రెల్ని పంపిణీ చేశాం. మిగతా వాళ్లకు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ - చిన్నకోదూరు

రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కొండా సురేఖ అన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని యాసంగి పంటకు రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి కాల్వల ద్వారా పొలాలకు బుధవారం సాగునీరు విడుదల చేశారు. రంగనాయక సాగర్ కింద 1 లక్ష 10 వేల ఎకరాల సాగు భూమి ఉందనీ, రంగనాయక సాగర్ లో 3టీఎంసీ ల పూర్తి నిలువ సామర్థ్యానికి ప్రస్తుతం 2.4 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని చెప్పారు. ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం పూర్తయిందనీ, నేడు రంగనాయక సాగర్ ఎడమ కాలువ ద్వారా 70 వేల ఎకరాలకు, కుడికాలువ ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ఎడమ కాలువ ద్వారా సిద్దిపేట జిల్లాలోని చిన్నకోదూరు, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట, సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట, ముస్తాబాద్ మరియు తంగళ్ళపల్లి మండలాలకు, కుడి కాలువ ద్వారా సిద్దిపేట అర్బన్, నంగునూరు మండలాలలోని చెక్ డ్యామ్‌లు, చెరువులకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెకర్ ప్రశాంత్ జె పాటిల్, ఇరిగేషన్ ఇఎన్సీ హరీరామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం

నవతెలంగాణ-తొగుట

రైతులకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం, నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకు, కస్తూర్బా బాలికల పాఠశాల భవనం ఆమె ప్రారంభించారు. అంతకు ముందు రైతులు యసంగి పంటలు సాగు చేసేందుకు మల్లన్నసాగర్ జలాశయం నుండి దుబ్బాక కేనాలకు నీరు విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం యాసంగి పంటలకు నీటిని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రైతుల పట్ల చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ఉన్న చిత్త శుద్ది కి తాను సంతోషం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,ఈఎన్స్ హరే రాం,ఈఈ సాయిబాబా, డిఈఈ శ్రీనివాస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రేడ్డి, పూజల హరికృష్ణ, ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి, తోగుట గ్రామ సర్పంచ్ పాగల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





'అనీమియా ముక్త్ తెలంగాణ'గా రూపొందాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-పుల్కల్

ఏ ఒక్క విద్యార్థి రక్తహీనతతో బాధపడకూడదని, తెలంగాణను 'అనీమియా ముక్త్ తెలంగాణ'గా రూపొందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని శివ్వంపేట స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'అనీమియా ముక్త్ తెలంగాణ' రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలకు రక్తహీనత ఉండకూడదన్న ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18 ఏండ్ల వరకు ప్రతీఅమ్మాయి, అబ్బాయి ఆరోగ్యంగా ఉండడానికి రక్తహీనత నిర్మూలించాలని ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే నెల రోజులు ప్రతీరోజు 100 నుంచి 300 మంది విద్యార్థులకు టెస్టులు చేయడం జరుగుతుందన్నారు. రక్తహీనతతో బాధపడే విద్యార్థులను గుర్తించి, వారికి మందులు అందజేస్తారన్నారు. హిమోగ్లోబిన్ లెవెల్స్ పెరగడానికి.. తీసుకునే ఆహారంలో ఐరన్ లోపం లేకుండా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పాఠశాలలోని పలువురు విద్యార్థులకు డాక్టర్లు పరీక్షించి హిమోగ్లోబిన్ శాతాన్ని చెక్ చేయడాన్ని మంత్రి స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. నిర్ణీత శాతం కన్న హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్స్ ఇచ్చారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ.. అనీమియా విముక్త్ తెలంగాణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, మనిషికి రక్తం ఎంత ముఖ్యమో, రక్తానికి హిమోగ్లోబిన్ అంతే ముఖ్యమని అన్నారు. రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత గల పిల్లలు మంచి ఐరన్ కలిగిన ఆహారం తీసుకోవాలని, మందులు కూడా వాడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ.. జిల్లాలో రక్తహీనత సమస్య లేకుండా నివారిద్దామన్నారు. రక్తహీనతతో బాధపడే బాలికలకు పెద్దయ్యాక గర్భస మయంలోనూ ఇబ్బందులు ఏర్పడతాయని, ఎవరు కూడా రక్తహీనతతో బాధపడకుండా కావాల్సిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి గాయత్రీ దేవి, డాక్టర్లు, ఆందోల్ ఆర్డిఓ, పోలీస్ అధికారులు, ఎంపీడీవో, తహసీల్దార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. విద్యార్థి భవిష్యత్తుకు పదవ తరగతి పునాది లాంటిదన్నారు. బుధవారం టీఎన్జీవో భవన్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 20 బీసీ వసతి గృహాలలో చదువుతున్న 209 మంది 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ వల్లూరి క్రాంతి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయొద్దన్నారు.రానున్న 55 రోజుల్లో ప్రణాళికతో చదవాలని సూచించారు. పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు. కొందరు విద్యార్థులు కలెక్టర్‌తో తమ గోల్ ఐఏఎస్ కావాలని, ఏ విధంగా చదవాలి, ఇప్పటినుండి ఎలా ప్లాన్ చేసుకోవాలన్న దానిపై తమకు మార్గ నిర్దేశం చేయాలని కోరారు. ప్రణాళికతో ఉన్న సమయం, సబ్జెక్టులవారీగా ఎలా చదవాలన్నది వ్యక్తిగతంగా ప్లాన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చదివింది క్వాలిటీగా ఉండాలన్నారు. రెగ్యులర్గా రివిజన్ చేసుకోవాలన్నారు. రాస్తూ చదవాలన్నారు. మానసికంగా స్థిర నిర్ణయం తీసుకొని కమిట్మెంట్‌తో ఉండాలన్నారు. పట్టుదలతో చదివి అనుకున్నది సాధించాలన్నారు. డోనర్ సత్యనారాయణ అందజేసిన ఆల్ ఇన్ వన్ బుక్, ఎగ్జామ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్ విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్, పరిశ్రమల శాఖ జీఎం ప్రశాంత్, మోటివేట్ స్పీకర్ మల్లికార్జున్ రావ్, కూన వేణుగోపాల్, ఆయా సబ్జెక్టుల ఎక్స్పర్ట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగన్ని రక్షించుకుందాం

కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత రాజ్యాంగన్ని రక్షించుకుందామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని సుందరయ్య భవన్‌లో '74 ఏళ్ల గణతంత్రం - రాజ్యాంగం ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై బుధవారం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమలులో ఉందన్నారు. అంబేద్కర్ నేతృత్వంలో 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు మన దేశానికి అణువుగా రాజ్యాంగం రాశారన్నారు. మనువాదులు భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేసుకుందామన్నారు. బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కృష్ణ, యాదగిరి దళిత యువత నాయకులు అనిల్ బుద్ధ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులు మల్లేశం, దాస్ సుధాకర్, జయ కుమార్,ప్రభు, నర్సిములు,పవన్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

- ప్రజా సమస్యలను అధికారులు పరిష్కరించాలి
- ఎమ్మెల్యే పెట్లోళ్ల సంజీవరెడ్డి



నవతెలంగాణ పెద్ద శంకరంపేట

ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ప్రజా సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే పెట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద శంకరంపేట పట్టణ శివారులో సర్వే నంబర్ 1, 258, 217,238, తదితర సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారికి వెంటనే నోటీసులు పంపించి కాపాడుకోవాలన్నారు. గత ఐదు సంవత్సరాల రికార్డులను తీసి ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ గ్రేసీ బాయికి సూచించారు. ఇరిగేషన్ ఐబీకి సంబంధించిన దాదాపు నాలుగు ఎకరాల స్థలాన్ని వెంటనే సర్వే చేయించి హద్దులు పాతడంతో పాటు ఎవరైనా కబ్జా చేస్తే తొలగించాలన్నారు. పేట శివారులో అక్రమ వెంచర్లు ఉంటే వాటికి నోటీసులు అందించి సక్రమంగా ఉన్నాయో లేవో మరోసారి పరిశించాలన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. రాణి శంకరమ్మ భూములకు సంబంధించి బినామీ పేర్లమీద రిజిస్ట్రేషన్లు చేశారని తమ దృష్టికి వచ్చిందని, దీనిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరణి తప్పుల తడకగా మారిందన్నారు. రేషన్ దుకాణాలలో ఇస్తున్న ముక్కిన బియ్యం ఎలా తినాలని పలువురు సభ్యులు సభ దృష్టి తీసుకొచ్చారు. మొదటిసారి సర్వ సభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డిని ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, తహసీల్దార్ గ్రేసీ బాయ్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, వైస్ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధుసూదన్, సురేందర్‌రెడ్డి, దానపల్లి నారాగౌడ్, పండరి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం ఇక్కడ.. సదుపాయాలు అక్కడ

- సీఎస్ఆర్ నిధులు ఎక్కడ?
- సంగారెడ్డి జిల్లా సీఎస్ఆర్ నిధుల మళ్లింపుపై కొనసాగుతున్న రగడ

నవతెలంగాణ జహీరాబాద్

జిల్లాలో స్థానిక యువతకు ఉపాధి కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు పరిశ్రమలను ఏర్పాటు చేస్తాయి. ఆయా పరిశ్రమల స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సౌకర్యాలతో పాటు సబ్సిడీలను అందిస్తాయి. రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఇచ్చింది. దీంతో పరిశ్రమల వ్యవస్థాపకులు ప్రభుత్వం సూచించిన ప్రాంతాలతో పాటు తమ ఉత్పత్తులకు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి, యువతకు ఉపాధి కల్పించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు తమ లాభాలలో రెండు నుంచి ఇరవై శాతం వరకు సీఎస్ఆర్ నిధుల కింద డబ్బు చెల్లించాలి. పరిశ్రమల యజమానులతో ప్రభుత్వం ఒప్పందం కుదిరించుకుంది. జిల్లాలోని పటాన్చెరు, జహీరాబాద్, సదాశివపేట్, సంగారెడ్డి ప్రాంతాలలో జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం నూతన పరిశ్రమలు వందల సంఖ్యలో వచ్చాయి. గత పాలకులు సీఎస్ఆర్ నిధులను పరిశ్రమల స్థాపన ప్రాంతంలో కాకుండా తమకు అనుకూలమైన నియోజకవర్గాలకు తరలించడంతో జిల్లాలో చర్చనీయాంశం గా మారింది. గత శాసనసభ ఎన్నికల్లో జహీరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గం సీఎస్ఆర్ నిధులపై పెద్ద మొత్తంలో చర్చ జరిగింది.

సీఎస్ఆర్ ఎలా వసూలు చేస్తారు?

పరిశ్రమల లాభాల్లో కొంత భాగం ఆయా ప్రాంతాల అభివృద్ధికి కేటాయించాలన్నదే సీఎస్ఆర్ నిబంధన. సంవత్సరానికి ఒక పరిశ్రమ రూ.500 కోట్ల నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు లాభాలు గడిస్తే అందులో రెండు శాతం నిధులను పరిశ్రమ స్థాపించిన ప్రాంతంలో అభివృద్ధికి కేటాయించాలి. ఆపై లాభాలు సాధించిన జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలు 10 నుంచి 20 శాతం వరకు సీఎస్ఆర్ నిధులు చెల్లించాలి. సంగారెడ్డి, జహీరాబాద్, సదాశివపేట ప్రాంతంలోని పలు మల్టీనేషనల్ కంపెనీలు సీఎస్ఆర్ నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ అకౌంట్‌లో జమ చేయడంతో కలెక్టర్లపై ఒత్తిడి తీసుకువచ్చి సిరిసిల్ల, సిద్దిపేట ప్రాంతాలకు తరలించారనే ఆరోపణలున్నాయి. సంగారెడ్డి, సదాశివపేటలోని పెద్దపెద్ద పరిశ్రమల నుంచి వసూలైన సీఎస్ఆర్ నిధులను ఆ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించకుండా సిద్దిపేట, సిరిసిల్లకు ఎలా కేటాయించారని, ఈ నిధుల మళ్లించడానికి కారణం ఏంటని ప్రస్తుత ప్రభుత్వం అధికారుల ద్వారా ఆరా తీస్తోంది. అధికారులు సమాధానం చెప్పేందుకు మీనమేషాలు లెక్కపెడుతున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిధుల మళ్లింపుపై ఎవరెవరి పాత్ర ఉంది? ఎలా మళ్లించారో విచారణ చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.



ఇదే జరిగితే జిల్లాలోని అధికారులతో పాటు పరిశ్రమల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తథ్యమని చర్చించుకుంటున్నారు. జహీరాబాద్, సదాశివపేట ప్రాంతంలోని పలు బహుళ జాతి కంపెనీలకు సంబంధించిన సీఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలించడంపై విచారణ చేస్తున్నారని తెలిసింది. విచారణ అనంతరం ఎంత మంది అధికారులపై, ఎన్ని పరిశ్రమలపై చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ప్రజా పక్షపాతి నవతెలంగాణ



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

ప్రజల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల గొంతుకై నవతెలంగా దినపత్రిక పనిచేస్తున్నదని ఆర్డీఓ వెంకటేష్ అన్నారు. ఖేడ్ ఆర్డీవో కార్యాలయంలో నవతెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ అక్షరం ప్రజా, కార్మిక, బడుగు బలహీన వర్గాల కోసం నవతెలంగాణ రాస్తున్నదన్నారు. అన్యాయంపై ఎలుగెత్తి.. సమాజ చైతన్యానికి పాటుపడుతున్నదన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ నారాయణఖేడ్ ఇంచార్జ్ అరుణ్, ఎంపీపీ తనయుడు రమేష్, సీపీఐ(ఎం) నాయకులు చిరంజీవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పరమేష్, ఎంసీపీఐయూ కుమార్, డీఎస్పీ మండలాధ్యక్షులు జీవన్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

సంగారెడ్డి

గురువారం | 25 జనవరి 2024 | www.navatelangana.com

మంత్రిని కలిసిన అమీన్‌పూర్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-అమీన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అమీన్‌పూర్ మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు జి.శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శశిధర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు ఈశ్వర్ రెడ్డి, చుక్కారెడ్డి, పెద్ద మల్లేష్ యాదవ్, అప్పారావు, మస్తాన్ నాయుడు, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే వినియోగించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే వినియోగించాలి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ మండలంలోని బూచినెల్లి గ్రామ పరిధిలో గల ఇండస్ట్రియల్ పార్కులోని సీఐసీ మహేంద్ర అండ్ మహేంద్ర అనుబంధ ఆటోమోటివ్ ప్లాంట్‌కు సంబంధించిన సీఎస్ఆర్ నిధులు రూ.55.7లక్షలతో నిర్మించిన రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టులను అదనపు కలెక్టర్ బుధ వారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ.. ఏ ప్రాంతంలోనైతే పరిశ్రమలను నెలకొల్పారో ఆ ప్రాంత అభివృద్ధికే సీఎస్ ఆర్ కింద తప్పకుండా నిధులు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్, సర్పంచ్ భారతమ్మ, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-అమీన్‌పూర్

మున్సిపాల్టీ పరిధిలోని సర్వేనెంబర్ 993లో గల ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రే చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ తహసిల్దార్ గౌరీ వత్సల్య మాట్లాడుతూ.. మున్సిపాల్టీ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతిరోజు రెవెన్యూ యంత్రాంగం అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్నదన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టే ఎవరినైనా వదిలే ప్రసక్తి లేదని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో అమీన్పూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కంది : మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను రెవెన్యూ సిబ్బంది బుధవారం కూల్చి వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము ప్రధాన రహదారిపై ఏర్పడిన మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నట్టు మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలతో కలిసి మున్సిపల్ చైర్మెన్ టీపీఆర్ ఆ సమస్యను బుధవారం పరిశీలించారు. గత కొద్ది రోజులుగా బంధం కొమ్ము నుంచి వస్తున్న మురుగునీరు ప్రధాన రహదారిపై చేరుతుండడం మూలంగా తీవ్ర దుర్వాసన వెలువడుతోంది. ఈ నేపథ్యంలో బంధం కొమ్ము నుండి వచ్చే మురికి నీటిని చందానగర్ ప్రధాన కాలువకు అనుసంధానం చేయడంతో సమస్యను పరిష్కరించ వచ్చని చైర్మన్ టీపీఆర్ ఎమ్మెల్యే గాంధీకి సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ.. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ బిజిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ టీఎంఆర్ఎస్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కోహిర్



మైనార్టీ గురుకుల విద్యా సంస్థల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని కోహిర్ టీఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ అలియా ఫారీదా తెలిపారు. కోహిర్ మైనార్టీ గురుకుల విద్యా సంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ముస్లిం, క్రిస్టియన్, పార్సీ, జైన్ సిక్కులతో పాటు ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఐదో తరగతిలో 40 సీట్లకుగాను 30 మైనార్టీలు విద్యార్థుణులు, 10 మంది నాన్ మైనార్టీ విద్యార్థుణలకు అవకాశం కల్పించనున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 5వ తరగతిలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. పూర్తి వివరాలకు ప్రిన్సిపాల్‌ను 7995057962 నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

8వ వార్డులో మున్సిపల్ చైర్మెన్ పర్యటన



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారంలోని 8వ వార్డు వైఎస్సార్ కాలనీలో మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి బుధవారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డితో కలిసి పర్యటించారు. కాలనీల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే కాలనీలో డ్రయినేజీ, విద్యుత్, నీటి కొరత ఉన్నదని ప్రజలు వారికి విన్నవించగా.. త్వరలో ఆ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సంగారెడ్డి ,ప్రశాంత్,వినోద్, వీరారెడ్డి, నబి, రవి, అజాం, రాఘవి, లలిత,సౌజన్య, కాలనీ మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెద్దలను ఒప్పించి ప్రేమ వివాహం జరిపించిన కౌన్సిలర్ దంపతులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న చెక్కా రాజు, సాధన గత ఐదేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. అయితే తల్లిదండ్రులు వారి ప్రేమను అంగీకరించలేదు. ఈ క్రమంలో బొల్లారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ సంతోషరెడ్డి దంపతులు.. ఆ ప్రేమికుల తల్లిదండ్రులను ఒప్పించి వారికి వివాహం జరిపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దంపతులు మాట్లాడుతూ.. ఓ ప్రేమ జంటకి వారి తల్లిదండ్రులను ఒప్పించి వివాహం జరిపించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా తమ అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు.కార్యక్రమంలో మురళి, సురేందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నీలం వైద్యశాలలో నేడు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక నీలం వైద్యశాలలో నేడు(గురువారం) ఉదయం 10 గంటల నుంచి ఉచిత సంతాన సాఫల్య చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్టు వైద్యశాల నిర్వాహకులు మహమ్మద్ ఎజాస్ తెలిపారు. ఈ శిబిరంలో మహిళా నిపుణురాలు డాక్టర్ ఎస్ గౌతమి సేవలు అందిస్తారన్నారు. ఈ సదావకాశాన్ని జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరం

నవతెలంగాణ-న్యాల్‌కల్

నేటి విద్యార్థులకు క్రమశిక్షణ, చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని స్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంగారెడ్డి అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులకు కబడ్డీ, కొక్కో, వాలీబాల్, క్రికెట్, చెస్, క్యారమ్, రన్నింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాలలో ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26న బహుమతులు అందజేస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. పోటీల కార్యక్రమంలో గురుకుల పాఠశాల స్వామీజీ నాయిన్ పీతా స్వామిజి, స్వామి నారాయణ ప్రిన్సిపాల్ రంగారెడ్డి, డైరెక్టర్ భీమారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆశిష్, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-సంగారెడ్డి



పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా, వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనకు జిల్లాస్థాయి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాలల (దత్తత) ప్రత్యేక అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లాలో వందశాతం రిజల్ట్స్ రావాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఫోకస్ చేయాలన్నారు. జిల్లాలో ఒక్కో ప్రభుత్వ పాఠశాలకు ఒక్కో ప్రత్యేక అధికారిని నియమించామని, పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధులను చేయడం, ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన చర్యలు చేపట్టాలని ప్రత్యేకాధికారులకు సూచించారు. ఆయా అధికారి బాధ్యతగా వ్యవహరించాలని.. రెగ్యులర్‌గా సంబంధిత పాఠశాలను సందర్శించి ప్రత్యేక తరగతులు షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయా, టెస్టులు నిర్వహిస్తున్నారా? అన్నది చూడాలన్నారు. చదువు పట్ల పిల్లలను చైతన్యపరిచి ప్రేరణ కల్పించాలన్నారు. 55 రోజుల్లో వారు ఏ విధంగా చదవాలన్న దానిపై సలహాలు, సూచనలు చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్‌కాల్ చేయాలని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతీసుకొని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేలా సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. షెడ్యూల్ మేరకు ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని, విద్యార్థులతో ప్రణాళికతో చదవడం, రివిజన్ చేయడం, రాస్తూ చదువుకోవడం ప్రాక్టీస్ చేయించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి లింబద్రి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివా సరావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేకాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఉర్సు ఉత్సవాలు ప్రతీక

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఉర్సు ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణ పరిధిలోని హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలకు ఆయన హాజరై.. దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందూ ముస్లిం తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. ఉర్సు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్జల్, ముస్లిం మత పెద్దలు లియాకత్ అలీ, వాజిద్ అలీ, హమీద్, అజ్మత్, ఇమ్రాన్, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రిని కలిశాను

- శాసనసభ్యుల ప్రోటోకాల్ విషయంపై ఫిర్యాదు చేశా..
- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసినట్టు ఎమ్మెల్యే మాణిక్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రిని కలవడం పట్ల పలు ప్రచార మాధ్యమాల్లో తమపై వస్తున్న వార్తలన్నీ అవాస్తవమన్నారు. ఈ అంశంపై అనవసరంగా ఊహగానాలు సృష్టించవద్దు అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. ప్రోటోకాల్‌లో అధికారులు ఇష్టవ వచ్చినట్టు వ్యహరిస్తున్నారని.. ఇది మంచి పరిణామం కాదని ఇలాంటి పలు విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్టు చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానంలో గులాబీ జెండా ఎగరేస్తామన్నారు. ప్రజలు, కార్యకర్తలు ఎవరు కూడా అబద్ధపు ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

హార్మోన్ల అసమతుల్యతతో అనారోగ్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్) ద్వారా ప్రభావితమైన వారిలో హార్మోన్ అసమతుల్యత కారణంగా పురుష హార్మోన్లు సాధారణం కంటే ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయని, దీని కారణంగా ఋతుక్రమం తప్పడం, బరువు పెరగడం, అధిక జుట్టు పెరుగుల, మొటిమలు, అండాశయ తిత్తులు, చర్మ సమస్యలకు దారితీస్తున్నట్టు సీనియర్ కల్సల్టెంట్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ప్రదీప్‌రెడ్డి దువ్వూరు, ఎండీ (ఇంటర్నల్ మెడిసిన్) వెల్లడించారు. జాతీయ బాలికా దినోత్సవం' సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో బుధవారం 'బియాండ్ ద ఎక్రోనిమ్స్: పీసీవోడీ-పీసీఓఎస్' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. మహిళల్లో పాలిసిస్టిక్ ఓవేరియన్ డిసీజ్, సిండ్రోమ్ల వ్యాప్తి, వాటి ప్రభావం గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ లక్ష్యం. పీసీవోఎస్ ప్రారంభంలోనే రోగ నిర్ధారణ, నిర్వహణల ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరు నొక్కిచెబుతూ, ఇది సంతానోత్పత్తి, శారీరక ఆరోగ్యం, గుండె ఆరోగ్యాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక వ్యాయామం, తగిన ఔషధాలు తీసుకోవడంతో పాటు ధూమపానం, మద్యపానం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ సమస్యను తోటి స్నేహితుల, కుటుంబ సభ్యులు, లేదా వై ద్యనిపుణులతో పంచుకుని, దానికి వీలైనంత త్వరగా తగ్గించుకునేందుకు ప్రయత్నించడం మంచిదని హితవు పలికారు. అనుభవజ్ఞుడి నుంచి మహిళారోగ్య సమాచారాన్ని తెలుసుకోవడానికి, అవగాహన పొందడానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంధించిన పలు ప్రశ్నలకు ఆయన తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.

ప్రజా గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ-జిన్నారం



ప్రజా గొంతుకై ప్రస్తుత సమాజంలో నవతెలంగాణ దినపత్రిక ఆదర్శవంతమైన పాత్రను సమున్నతంగా నిర్వహిస్తోందని జిన్నారం మండల పరిషత్తు అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో నవతెలంగాణ దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి నవతెలంగాణ పత్రిక నిర్విరామంగా కృషి చేస్తున్నదని కితాబిచ్చారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడంలో, చైతన్య పూరితమైన సమాజం కోసం విశేషంగా కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ వెంట జిన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, యువ నాయకులు దమ్మగౌని హరి శంకర్ గౌడ్, కోరబోయిన నరేష్, ఎర్రవాలి ప్రవీణ్ ఇమ్రాన్, వెంకటేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యువకుల అరెస్టును నిరసిస్తూ ధర్నా, రాస్తారోకో



నవతెలంగాణ-హత్నూర

ఓ ముస్లిం యువకుడి దుకాణాన్ని తగులబెట్టారని అనుమానిస్తూ కొందరి యువకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. మండంలోని దౌల్తాబాద్ గ్రామం నుంచి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వరకు హిందూ యువజన నాయకులు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. కాగా రెండ్రోజుల క్రితం దౌల్తాబాద్ పట్టణంలో శ్రీరామ శోభా యాత్రలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం విధితమే. అయితే ఓ ముస్లిం యువకుడే ఈ ఘటనకు కారణమని అనుమానిస్తూ.. అతనికి ఉన్న పండ్ల దుకాణాన్ని కొందరు యువకులు తగులబెట్టారు. అయితే ఈ పండ్ల దుకాణాన్ని తగలపెట్టారని అనుమానిస్తూ కొందరు యువకులను పోలీస్ స్టేషన్‌కు రప్పించి అందులోకి తీసుకున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తూ హిందూ నాయకులు బుధవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కౌన్సిల్ మెంబర్ రాజేందర్‌లు జిన్నారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే అదుపులో తీసుకున్న యువకులను వారి పూచీకత్తు మీద వదిలిపెట్టారు. దౌల్తాబాద్ కు చేరుకున్న మురళి యాదవ్ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టి రామ భక్తులైన హిందూ యువకులను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఘటన స్థలానికి జిన్నారం సీఐ వేణు కుమార్ చేరుకొని నచ్చ చెప్పడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

- సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా సహించబోం
- ఫేక్ మెసేజ్, వీడియోలు పెడితే.. గ్రూప్ అడ్మిన్‌లపై చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ రూపేష్ హెచ్చరిక



నవతెలంగాణ-సంగారెడ్డి

మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రూపేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ప్రజల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదన్నారు. ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని, ప్రజలందరు మతసామరస్యంగా ఉండాలని సూచించారు. ఇతరుల మనోభావాలను కించపరి చేలా, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా రెచ్చగొట్టే వాక్యలు చేసిన, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ గ్రూపులలో ఫేక్ మెసేజ్, వీడియోలు పెడితే గ్రూప్ అడ్మిన్ లపై చర్యలుంటాయని హెచ్చరించారు. జిల్లా ప్రజలు వదంతులను నమ్మొద్దని, వాట్సప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టే ఫేక్ మెసేజ్, వీడియోల పట్ల జాగ్రత్తగా వుండాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే మెసేజ్‌ల్లో వాస్తవ, అవాస్తవాలను తెలుసున్న తరువాతనే మెసేజ్‌లు ఫార్వడ్ చేయాలని సూచించారు. అన్ని మతాల ప్రజలు సోదరా భావంతో ఉండాలని, కుల మతాలకు అతీ తంగా పండుగలు జరుపుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకల పని పట్టడానికి జిల్లా నిఘా వ్యవస్థ, స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు అనుక్షణం పర్యవేక్షిస్తున్నాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని రకాల భద్రత పరమైన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

అట్టహాసంగా మోతీమాత జాతర ప్రారంభం

నవతెలంగాణ-జహీరాబాద్



మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లి తాండాలో గిరిజన ఆరాధ దైవం మోతీమాత 24వ జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. తాండాలోనే యువకులు భాజా భజంత్రీల మధ్య జెండా ఊరేగింపు కార్యక్రమంతో బుధవారం ఈ జాతర మహోత్సవం ప్రారంభించారు. మూడు రోజులపాటు(24,25,26) ఈ జాతర కొనసాగుతున్నది. ఈ జాతరకు కర్ణాటక, మహారాష్ట్రతో పాటు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు హాజరవుతారు. గిరిజనుల ఆచారం ప్రకారం వారి వనదేవతకు జాతరలో మొక్కులు చెల్లించి.. ఏ విధమైన రోగాలు రాకుండా పంటలు బాగా పండాలంటే మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరకు అధ్యక్షులు పాలకమండలి కిషన్ పవర్ సమక్షంలో పూర్తి స్థాయిలో అధికారులు ఏర్పాటు చేశారు. జహీరాబాద్ ఆర్డీవో వెంకటరెడ్డి వివిధ శాఖల అధికారులను సమన్వయపరుస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్, ఎక్సైజ్, వైద్య పంచాయత్ రాజ్, నీటిపారుదల శాఖల అధికారులతో పాటు విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో జాతరను విజయవంతం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. గత ప్రభుత్వం ఈ జాతరకు ప్రాధాన్యత ఇచ్చి.. మంత్రి హరీశ్ రావుతో పాటు జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కలెక్టర్లు సైతం జాతరను సమీక్షించారు. వనదేవతకు ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి





నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. స్థానిక శ్రామిక్ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన సీఐటీయూ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్కీం వర్కర్స్ సమస్యలపై దేశ వ్యాప్త పిలుపులో భాగంగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌కు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. గత పదేండ్లుగా అధికారంలో ఉన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నదన్నారు. కనీస వేతనం అమలు చేయకుండా, కార్మిక చట్టాలు రద్దు చేసి లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని మండిపడ్డారు. ధరలు తగ్గిస్తామని, ప్రతి పౌరుడి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి వేయలేదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా సమ్మె, గ్రామీణ బ్యాంక్ నిర్వహించడం జరుగుతుందని దీన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్,వివిధ రంగాల, పరిశ్రమల నాయకులు నందమ్మ, నాగమణి, నర్సయ్య, నరేష్, సువర్ణమ్మ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, కర్షకుల గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ, వ్యకాస,రైతు, బీకేఎంయూ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్‌లో బుధవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, వ్యకాస, రైతు, భారతీయ మద్దూర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జి.సాయిలు, ఎం.నరసింహులు, బి.యాదవరెడ్డి, ఎండి.తాజుద్దీన్లు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పదేండ్లుగా కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంభిస్తున్నదని మండిపడ్డారు.ఈ సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్
- సంగారెడ్డిలో దుండగుల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సంగారెడ్డి



కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, మనువాద దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో దుండగుల దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. అనంతరం మానిక్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించినంత మాత్రాన వారి ఆశయాలను అడుకోలేరన్నారు. అంబేద్కర్‌ను అవమానించడం అంటే దేశాన్ని అవమానించడమే అన్నారు. మనువాదులకు అంబేద్కర్ విగ్రహాలను చూస్తే ఎందుకంత అక్రోశమని మండి పడ్డారు. గత రెండ్రోజులుగా కర్ణాటక రాష్ట్రంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహా న్ని అవమానించిన మనువాద దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని వారిని కఠినంగా శిక్షించాలన్నా రు. దేశద్రోహం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.అశోక్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు సహాయ కార్యదర్శి ప్రవీణ్, దళిత సంఘాల నాయకులు అనిల్, బుద్ధ పోతరాజు పవన్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దాస్ ,మల్లేష్ సుధాకర్, దివాకర్, కుమార్, నాయకులు దత్తు, సాయిలు, విజయ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



అధిక సాంద్రత పత్తి సాగులో రైతులకు మెలుకువలు

నవతెలంగాణ-జోగిపేట

అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిలో క్షేత్రస్థాయి దినోత్సవాన్ని పురస్కరించుకుని సాగు మెలుకువలపై సంగుపేట ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ కే. రాహుల్ విశ్వకర్మ రైతులకు మెలుకువలు చెప్పారు. ఈ మేరకు మండల పరిధిలోని చింత కుంట గ్రామంలో క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. వివిధ సంకరాలు, చీడపీడలు, ప్రాముఖ్యత గురించి వివరించారు.కార్యక్రమంలో జోగిపేట ఏడిఏ అరుణ, ఏవో రత్నకుమారి, ఏ ఈఓలు శ్రీనివాస్, శ్రీకర్, అనిత, లక్ష్మీ కాంత్,రాజశేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE CUM ASSISTANT SESSIONS JUDGE SANGAREDDY DIST. AT: SANGAREDDY

O.S.NO. 7 OF 2024

Between:
AnugulaChandna & anothers
.........Plaintiff
AND
Kaveti Shiva Kumar & another
..........Defendants

To,
To Whomsoever it may Concern.
..............(Defendant No. 2)

Whereas the plaintiff have filed the above suit for Declaration to Declare the Plaintiff's As Legal Heirs Of Late (Anuguala Hanumanth Reddy S/o. AnugulaJangan Reddy) against you vide. O.S.No.7 of 2024. You are hereby summoned to appear in this court, in person or by a pleader on 27-02-2024 at 10-30.A.M Including answer the same, failing which the matter will be decided ex-parte.

//BY ORDER OF THE COURT//
Middhinti Srinivas
Advocate
Sangareddy District.

IN THE COURT OF THE HON'BLE PRL. JUINOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS COURT JUDGE SANGAREDDY DIST.AT: SANGAREDDY

O.S.NO. 1298 OF 2023

Between:
Vidagoti @Vadde Laxmi 7 anothers
.........Plaintiff
AND
V. Anjaiah & another
..........Defendants

To,
To Whomsoever it may Concern.
..............(Defendant No. 2)

Whereas the plaintiff have filed the above suit for Declaration to Declare the Plaintiff's As Legal Heirs Of Late(Vadde @ Vidagoti Ramulu S/o. Vadde Mallaiah) against you vide. O.S.No.1298 of 2023. You are hereby summoned to appear in this court, in person or by a pleader on 29-01-2024 at 10-30.A.M Including answer the same, failing which the matter will be decided ex-parte.

//BY ORDER OF THE COURT//
Middhinti Srinivas
Advocate
Sangareddy District

పంట పొలాలను పరిశీలించిన ఏవో నాగ మాధురి

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



హవేలి ఘనపూర్ మండలంలోని చౌట్లపల్లి కొచ్చేరువు తండా, హవేలీ ఘనపూర్, ముత్తాయిపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పంట పొలాలను ఏవో నాగ మాధురి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట పొలాలలో నారు వేసిన తర్వాత ప్రతిరోజు పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఏఈఓలను కాండం తొలుచు పురుగు వేరు కుంట్లు ఉధృతి గురించి అడిగి సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. మోగి పురుగు ప్రారంభ దశలో ఉన్నప్పుడు జాగ్రత్తలు తీసుకొని నివారించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు భార్గవ్, ప్రశాంత్, రాకేష్ రైతులు రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్

గురువారం | 25 జనవరి 2024 | www.navatelangana.com

వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-నార్సింగి



గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని సంఖాపూర్ గ్రామంలో వాలీ బాల్, క్రికెట్ టోర్నమెంట్‌లను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ప్రారంభించి ప్రసంగించారు. ఆటలతో ఆరోగ్యం కలుగుతుందన్నారు. యువత ఆరోగ్యంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. యువత దుర్వ్యసనాలను వదిలి, శారీరిక, మానసిక దృఢత్వంపై మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో గెలుపోటములు స్వీకరించాలని కోరారు. విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజు బహుమతులను అందిస్తామని సుజాత శ్రీనివాస్ తెలిపారు.

చల్మెడలో వరి పొలాన్ని సందర్శించిన ఏఈఓ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో వరి పొలాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ సందర్శించారు. వరికీ కాండం తొలుచు పురుగు జింక్ రోగం సోకిందని, రైతులు కాండం తొలుచు జింక్ రోగ నివారణకు క్లోరాంత్ర నిలిప్రోల్ ఎకరానికి 60 ఎంఎల్ జింక్ సల్ఫేట్, 400గ్రా.లను స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. స్ప్రే చేసే ముందు పొలంలో నీరు తగ్గించి మందును కొట్టాలన్నారు. తరువాత ప్రతిఒక్క రైతు నాటు వేసిన తర్వాత కలుపు తీసి యూరియా, పొటాష్ మందులు కలిపి వేయాలన్నారు. తరువాత గింజలు ఏర్పడే ముందు మళ్ళీ యూరియా పొటాష్ వేయాలన్నారు. గింజ గట్టిదనానికి పలు సూచనలు చేశారు. దేవేందర్ రెడ్డి, గడ్డం శివరాజ్, ఆకుల సిద్దిరాములు, బెస్త నర్సింహులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం రుక్మాపూర్, కొండాపూర్ గ్రామాలలో ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ కమిటీలు వేశారని జిల్లా ఉపాధ్యక్షులు గౌతం తెలిపారు. కొండాపూర్ ఎన్‌పీఆర్‌డీ గ్రామ అధ్యక్షుడి గా స్వామి, ఉపాధ్యక్షులు గణేష్, రుక్మాపూర్ గ్రామ అధ్యక్షుడిగా రఘుపతి, ఉపాధ్యక్షులుగా భూమయ్య, వివిధ శాఖలతో పాటు పలువురు సభ్యులను నియమించినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్



హవేలీ ఘనపూర్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన మర్కిలి సుశీల(62) మృతి చెందారు. బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దృష్టికి కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లగా బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల సిద్ధగిరి గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ తలారి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి సాయి బాబా, మర్కిలి వెంకట్, ఇండ్ల శ్రీకాంత్, గుర్రాల పద్మారావు, లెంక గోపాల్, గుండు యేసు, మిద్దె ప్రకాష్, తొగరి సామిల్, తదితరులు పాల్గొన్నారు.

జెండావిష్కరణలో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

నవతెలంగాణ - నిజాంపేట్



మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ కోరారు. ఈ మేరకు మండల అభివృద్ధి అధికారికి ఆయన వినతిపత్రం అందజేశారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండల కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేగుంట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ ఆడపిల్లలు లేని సమాజాన్ని ఊహించలేమని, ఆడపిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దామన్నారు. సమాజంలో లింగ వివక్షత నిర్మూలించినప్పుడే సమ సమాజం నిర్మించబడుతుందన్నారు. భారతదేశ రాష్ట్రపతి మహిళ అని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా మహిళనేనని, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని బాలికలు కూడా అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు రాధా, సరస్వతి, శ్రీవాణి, రమ, లలిత, శారద, శ్రుతి, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమ పాలన

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



కాంగ్రెస్ పాలనలోనే సామాన్య మధ్యతరగతి ప్రజలకు సమాన న్యాయంతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి చెందుతారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం తూప్రాన్ మండలంలోని బ్రాహ్మణపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో మున్సిపల్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వివిధ పార్టీల నుంచి అధిక సంఖ్యలో నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం దొరల ప్రభుత్వమని, పది సంవత్సరాలలో ఏనాడు ప్రజలకు కలవని పరిస్థితి అన్నారు. ప్రజలు దొరల, గడీల పాలనను అంతంచేసి మార్పు కోరుకుని ప్రజాపాలన అందించే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, వేమారెడ్డి, కౌన్సిలర్ జిన్న భగవాన్‌రెడ్డి, నాయకులు పల్లెర్ల రవీందర్‌గుప్త, శశిభూషన్‌రెడ్డి, నాగరాజ్‌గౌడ్, ఉమర్, అనిల్‌కుమార్, సత్యనారాయణ, జింక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు..పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలి

సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

డీఎల్పీవో వేదవతికి వినతి పత్రం అందజేత

నవ తెలంగాణ- గజ్వేల్



డివిజన్ పరిధిలోని గజ్వేల్, ములుగు, వర్గల్ మర్కుక్, జగదేవ్పూర్, రాయపోల్, కొండపాక మండలాల్లో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గజ్వేల్ డీఎల్పీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పంచాయతీలో ఆరు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. అనేక గ్రామాల్లో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదన్నారు. ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ నిధులు లేవని, తమ చేతిలో ఏమీ లేదని చెబుతున్నారని అన్నారు. రెండు మూడు నెలలుగా జీతాలు రాకపోతే కార్మికుల రోజువారీ అవసరాలు ఎలా తీరుతాయన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో వచ్చే వేతనం సరిపోక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతుంటే ప్రస్తుతం వస్తున్న వేతనాలు రాకపోవడంతో అప్పుల పాలు కావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని చెప్పిన అనేక గ్రామాల్లో ఇప్పటికీ కట్టడం లేదని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వెంటనే కనీస పరమైన సౌకర్యాలు కల్పించి బీమా అమలు చేయాలని వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో గ్రామపంచాయతీ కార్మికుల సమీకరించి ఆందోళన చేపడతామని తెలిపారు డిఎల్పిఓ మాట్లాడుతూ సెక్రటరీ తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీ యూనియన్ నాయకులు యాదగిరి నాగరాజు భరత్, చెన్నయ్య, బాబురావు, బిక్షపతి బాబు నాంపల్లి, రాములు ,లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- జూనియర్స్ సివిల్ జడ్జి, స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ కల్పన

నవతెలంగాణ-మెదక్ టౌన్



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జూనియర్స్ సివిల్ జడ్జి, స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ కల్పన కోరారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మెదక్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ పూర్వకాలంలో సతిసహగమనం, బాల్య వివాహాలు, ఆడపిల్లలు పుట్టగానే వడ్ల గింజ వేసి చంపేసేవారన్నారు. ఆడవారిని దాసిగా చూసేవారని, అనేక సంఘ దురాచారాలు ఉండేవన్నారు. ఎక్కడైతే ఆడవారు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని వివరించారు. ఆడపిల్లల సంరక్షణ తల్లిదండ్రులతో పాటు సమాజంలో అందరి బాధ్యత అన్నారు. బాలికలను గర్భంలోనే తుంచి వేయకుండా కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో భేటీ పడావో పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. పిల్లలకు జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, పాల్గొనే హక్కు, రక్షణ హక్కు ఉందని, విద్యార్థినిలు ఒక గోల్ పెట్టుకొని జీవితంలో ముందుకెళ్లాలని సూచించారు. మొబైల్ ఫోన్స్‌కు బానిసలు కావొద్దని, తల్లిదండ్రులు పిల్లలకు కనీస వివాహ వయస్సు వచ్చే వరకు పెళ్లి చేయకూడదన్నారు. చదువు పైన శ్రద్ధ చూపాలన్నారు. జీవితంలో గొప్పగా ఎదగాలంటే కష్టపడి చదవాలన్నారు. అనవసర విషయాలు పట్టించుకోకూడదని సూచించారు. పిల్లల విద్య, ఆరోగ్యం, భోజనం, వసతి గురించి పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే 100 కి, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098కి, సఖి సెంటర్ హెల్ప్ లైన్ నంబర్ 181కి, షీ టీం వాట్సాప్ నంబర్ 6303923823, భరోస డయల్ ఫ్రీ నంబర్ 8712657964కి ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రజీమున్నిసా బేగం, ప్యానల్ అడ్వకేట్ కరుణాకర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిద్ధాగౌడ్, షీటీం మెంబర్లు ప్రమీల, విజయ్,సీఏఆర్ పిఈడి ఎన్జీవో మెంబర్లు సంధ్య, రాజేందర్, భరోస మెంబర్ శ్రీలత, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ మెదక్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పాఠశాల సిబ్బంది ఉమారాణి, లక్ష్మి, పాఠశాల విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి



- ఆడ పిల్లలు సైబర్ నేరాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- ఆడ, మగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలి
- 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

బాల్య వివాహాలను నిర్మూలించాలని, ఆడ పిల్లలు సైబర్ నేరాలకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. మెదక్ కలెక్టరేట్‌లో జాతీయ బాలిక దినోత్సవాన్ని బుధవారం అదనపు కలెక్టర్ రమేష్, అదనపు ఎస్పీ మహేందర్‌లతో కలిసి నిర్వహించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వలన సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఆడ, మగ అనే తేడాలు పిలిచే పిలుపులో ఉండాలి తప్ప చూపించే ప్రేమలో ఉండకూడదని, సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారన్నారు. ఈ జాడ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలన్నారు. పాఠశాలలలో విద్యార్థి, విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన, ప్రతి అంశంపై చర్చించే అవగాహన ఉండాలన్నారు. సమాజంలో అమ్మాయిలు స్నేహితులకుగాని, తమ తోటి వారు సమస్యలలో ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కొనేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు. తల్లి తండ్రులు, టీచర్లు స్నేహభావంతో ఉన్నపుడు సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలను వారితో ధైర్యంగా చెప్పగలుగుతారన్నారు. అధికారులు, ఎన్జీఓలు గ్రౌండ్ స్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని, అమ్మాయిలను గర్భస్థ శిశువు నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. అనంతరం బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దామన్నారు. వారి బంగారు భవితకు పునాది వేద్దామన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదామన్నారు. బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్దాం 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దామని, మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. అమ్మాయిలు వారి అనుభవాల గురించి తెలిపారు. బేటీ బచావో- బేటీ పఢావో కాలెండర్, కెరీయర్ గైడెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇద్దరు అడ పిల్లలు ఉన్న తల్లితండ్రులకు సన్మానం చేశారు. రాష్ట్ర స్థాయి బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన నర్సాపూర్ ఎస్సీ బాలికల హాస్టల్‌కు చెందిన మలోతు శ్రీలతను అభినందించి, శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో డీఆర్వో పద్మశ్రీ, జిల్లా విద్య శాఖ అధికారి రాధాకిషన్, జిల్లా వైద్యాధికారి చందు నాయక్, సూపర్ వైజర్స్, చైల్డ్ లైన్ కోర్డినేటర్లు, వివిధ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, వివిధ ఎన్జీవోల అధికారులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.



నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్
- యూనిట్ అధ్యక్షులుగా అశోక్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-చేగుంట



అన్ని వర్గాల ఉద్యోగస్తులకు టిఎన్జీవో సంఘం అండగా ఉంటుందని, టీఎన్‌జీఓ మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో చేగుంట యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఉద్యోగులు సమర్ధవంతంగా అందించడంలో వారి సేవలు అభినందనీయమన్నారు. ఉద్యోగుల సమస్యలు సంఘం దృష్టికి తీసుకురావాలని, తద్వారా సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. నూతన పెన్షన్ విధానం, కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ విధానం, ఆదాయ పన్ను పరిమితి పెంపు తదితర సమస్యలపై అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో వ్యూహాత్మక పోరాటాల ద్వారా సాధించుకోవాలన్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు టీఎన్జీవో సంఘం అండగా ఉంటుందని ఉద్యోగులు చింతించాల్సిన అవసరం లేదని తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులు కే.అశోక్ రెడ్డి, కార్యదర్శి విజయ్ కుమార్, సహాధ్యక్షులు, చంద్రశేఖర్, కోశాధికారి, మహమ్మద్ కలీం, ఉపాధ్యక్షులు మాధవి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మీటర్లు లేకుండా విద్యుత్ వాడితే కేసులు తప్పవు



నవతెలంగాణ-నార్సింగి : విద్యుత్ మీటర్లు లేకుండా విద్యుత్‌ను వాడితే కేసులు తప్పవని విద్యుత్ శాఖ ఏఈ సీహెచ్ స్వామి హెచ్చరించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇప్పటి వరకు అన్ని రకాల కనెక్షన్‌ల బకాయి రూ.70 లక్షలు ఉందన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తామన్న 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం కూడా విద్యుత్ కనెక్షన్‌తో ఏర్పాటు చేసిన మీటర్ ఉన్న వారికే వర్తిస్తుందని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ దుర్వినియోగం చేస్తూ పౌల్ట్రీ షెడ్లు వాడుతున్నారని, వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. డీడీలు కట్టని రైతులు వెంటనే డీడీలు కట్టుకోవాలని సూచించారు. వ్యసాయ విద్యుత్‌కు తప్ప, గృహ, వాణిజ్య, వ్యాపార, అవసరాలకు విద్యుత్ వాడకం కొరకు తప్పనిసరిగా కనెక్షన్ (మీటర్) కలిగి ఉండాలన్నారు.

ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పశువైద్యాధికారి లక్ష్మి

నవతెలంగాణ-మనోహరాబాద్



పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి లక్ష్మి రైతులకు సూచించారు. బుధవారం మనోహరాబాద్ మండలంలోని పాలాట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధితో పాటు వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 110 పశువులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించినట్టు తెలిపారు. వాటిలో గర్భ కోశ వ్యాధి చికిత్సలను 9 పశువులకు వివిద రకాల వ్యాధులతో వచ్చిన పశువులకు ఉచితంగా మందులకు అందజేసినట్టు తెలిపారు. దాంతో పాటు పశువులకు కృత్రిమ గర్భాధారణ, నట్టల నివారణ మందులను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. పశువులలో అధికంగా పాల దిగుబడి పెరిగే విధంగా రైతులు అవగాహనతో ఉండాలని వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌వో రాజారాం, జెవివో మంజుల, డిఎల్‌వోఎ సూపర్‌వైజర్ సత్యనారాయణ, గోపాల మిత్రలు రామస్వామి, శ్రీనివాస్, శేఖర్, వోఎస్‌లు చిరంజీవి, జహీదాబేగం, రైతులు పాల్గొన్నారు.

సమిష్టిగా పట్టణ అభివృద్ధికి పాటుపడదాం

- సాధారణ సమావేశంలో 28 అంశాలపై ఏకగ్రీవ తీర్మానం
- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం చైర్మన్ ఆకుల రజిత అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపల్ కొత్త బిల్డింగ్ మిగులు పనులు చేపట్టుట, స్మశాన వాటిక లైట్స్, లాండ్ స్కేలింగ్, క్లీన్ టాయిలెట్స్ క్యాంపెన్, పట్టణంలో ఉన్న అన్ని నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్ ఆస్పిరేషనల్ పారామీటర్స్ ఉండే విధంగా అప్ గ్రేడ్, మల్లెచెట్టు చౌరస్తా వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో మిగులు పనులు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్న 110 మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులు, నూనె, సబ్బులు, పాదరక్షలు 2023-2024 సంవత్సరమునకుగాను కొనుగోలు చేసి కార్మికులకు ఇచ్చుటకు, మంచి నీటి సరఫరా చేయు బావులలో క్లోరినేషన్ కొరకు బ్లీచింగ్ పౌడర్ బస్తాలు కొనుగోలు చేయుట, పైప్ లైన్‌లు, ట్యాంకుల రిపేర్‌లను కలుపుకుని 28 అంశాలపై ఏకగ్రీవంగా కౌన్సిల్ తీర్మానం చేశారు. సమావేశంలో కమిషనర్ రాజశేఖర్, వైస్ చైర్మన్ ఐలేని అనిత రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి, భాగ్యరెడ్డి, హరీష్, దొడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కొండా సురేఖను కలిసిన కలిముద్దీన్

నవ తెలంగాణ-సిద్దిపేట



రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి యాసంగి వంటకాలానికి సాగునీటి విడుదల కోసం వచ్చిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖను మర్యాదపూర్వకంగా కలిసినట్లు టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కలిముద్దిన అహ్మద్ తెలిపారు.

గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ :

హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి గ్రామంలో తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందిన గీత కార్మికుడు మాటూరి రవీందర్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్ కోరారు. తాటి కల్లు గీసుకొని బతికే గీత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక సంఘం (సొసైటీ) ఉపాధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పెరుమాండ్ల నర్సాగౌడ్, పచ్చిమట్ల రాజయ్య గౌడ్, పూదరి సత్యనారాయణ గౌడ్, ఇల్లందుల తిరుపతి గౌడ్, తాళ్లపెల్లి మల్లేశం గౌడ్, బొడుగే వెంకటేష్ గౌడ్, పచ్చిమట్ల రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర కల్వర్టుకు మరమ్మతులు చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల, కూటిగల్ గ్రామాల మధ్య ప్రమాదకరంగా ఉన్న బీటీ రోడ్డు కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేయాలని సీపీఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రమాదకరంగా ఉన్న బీటీ రోడ్డు కల్వర్టును సీపీఎం నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వల్లంపట్ల, కూటిగల్ గ్రామాల మధ్య బీటీ రోడ్డు కల్వర్టు పెద్ద గుంతగా మారి ప్రమాదకరంగా ఉందన్నారు. మేడారానికి, కూటిగల్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తారని, కల్వర్టు కూలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే బీటీ రోడ్డు కల్వర్టుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో చదివే పై తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా ఏటి త్రివేణి, మండల విద్యాధికారిగా డి సౌమ్య, జిల్లా ఉప విద్యాధికారిగా అక్కోజు గణేష్, జిల్లా విద్యాధికారిగా సుద్దాల రాహుల్ తదితరులు విధులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు ఎండీ.మహబూబ్అలి, జి.సంజీవ్, ఎస్. రమణారెడ్డి, ఇ.పార్థసారథి, పి. హరికృష్ణ, పీ. విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్.కోదండరామ శర్మ,పీఈటీ బి.శ్రీనివాసులు పర్యవేక్షించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



నవతెలంగాణ-సిద్దిపేట

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సీఐ దుర్గా అన్నారు. ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో బాలికా దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, వివక్ష, అభివృద్ధి అంశాలపై వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలంటే కుటుంబం నుండి సమాజం వరకు వివక్ష ఉండకూడదని అన్నారు. సాంఘిక, విద్య విషయాలపై ఇంకా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థినులు లక్ష్యాన్ని ఎన్నుకొని శ్రద్ధతో చదవాలన్నారు. భావి భారత పౌరులుగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత క్రీడా పోటీలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. విజయకుమార్, స్వార్డ్ సంస్థ ,స్నేహిత, భరోసా సంస్థల సభ్యులు వసంత, రూప ,హరిత, సౌమ్య, పాఠశాల ఉపాధ్యాయులు గీతాదేవి, శ్రీదేవి, కాత్యాయని, జోత్స్న ,జి. తిరుపతి రెడ్డి, వెంకటరమణ, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి , లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అంతా మాటలపైనే..

- అనుమతుల్లేకుండా పోతారంలో అక్రమ వెంచర్
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- డీటీసీపీ అనుమతులు లేకుండానే ప్లాట్ల విక్రయాలు
- మోసపోతున్న కొనుగోలుదారులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని పోతారం గ్రామ శివారులోని సర్వే లలో 181/2, 182/2, 183ఏ/4/2, 183బీ/1, 183బీ/2, 184/1, 189/అ/1, 190 సుమారు మూడెకరాల విస్తీర్ణంలో వ్యసాయేతర భూమిగా మార్చకుండానే వ్యాపారస్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతుల్లేకుండా అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు సాగిస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేశారు. ప్రజల ఆకాంక్షనే పెట్టుబడిగా పెట్టి అకాశాన్ని అర చేతులో చూపిస్తూ ప్లాట్లు అంటగడుతూ ప్రజలను మోసగిస్తూ కోట్లు దండుకుంటున్నారు. అక్రమ భూ దందా జరుగుతున్నా రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదు.

ఒకప్పుడు పట్టణాలకే పరిమిత మైన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇప్పుడు పల్లె ప్రాంతాలకు విస్తరిం చింది. పచ్చని పంట పొలాలు కూడా వ్యాపారుల చేతుల్లో పడి కనుమరుగవుతున్నాయి. మండల కేంద్రానికి ప్రధాన రోడ్లకు అనుకుని ఉన్న వ్యవసాయ సాగు భూములు వెంచర్లుగా రూపాంతరం చెందుతున్నాయి. అధికారులు, పాలకులు మామూళ్ల మత్తులో పడి పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెంచర్ వనిబంధనల ఉల్లంఘనుసుగులో అక్రమ వ్యాపారం సాగుతున్నా అధికారులు అచేతన స్థితిలో ఉండడం గమనార్హం. ఎలాంటి అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది.

అంతా మాటలపైనే..


అధికారుల మాటలపైనే వెంచర్ లే అవుట్ గీసి డీటీసీపీ అనుమతుల్లేకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వ్యాపారులు యథేచ్ఛగా ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. పోతారం గ్రామ శివారులో వ్యాపారస్తులు అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నా అధికార యంత్రాంగం, పంచాయతీ పాలకవర్గం సభ్యులు వెంచర్ నిర్వాహకులు సాగిస్తున్న అక్రమ వ్యాపారానికి వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నిబంధనల ఉల్లంఘన

డీటీసీపీ నిబంధనలను ఉల్లంఘించి రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వ్యాపారులు వెంచర్లో ప్లాట్లను విక్రయిస్తున్నారు. డీటీసీపీ నిబంధనలను పూర్తిగా ఏర్పాటు చేసి నిర్ణీత రుసుం ప్రభుత్వానికి చెల్లించి వెంచర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి. అన్ని పరిశీలించి అధికారులు అనుమతులు జారీ చేయాలి. ఎలాంటి అనుమతుల్లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్ల విక్రయాలు సాగిస్తూ ప్రజలను మోసం చేస్తున్నా అధికారులు వ్యాపారుల మాటలపైనే అధారపడడం పలు అనుమానాలు తీవిస్తోంది. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి అక్రమ వెంచర్లకు అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నోటీసులు జారీ





పోతారం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన వెంచర్పై పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చి వేస్తాం.

– విష్ణు వర్ధన్, ఎంపీఓ

చర్యలు తీసుకుంటాం

పోతారం గ్రామ శివారులోని వ్యవసాయ సాగు భూమిలో వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లుగా విక్రయిస్తున్నారని మా దృష్టికి రాలేదు. ఎలాంటి అనుమతుల్లేకుండా వెంచర్ ఏర్పాటు చేసినట్లు తేలితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.

– ఎర్రోల్ల శ్యామ్, తహసీల్దార్

గజ్వేల్ అసెంబ్లీ స్పెషల్ అధికారి హోదా రద్దు

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేసీఆర్ వ్యక్తిగత అధికారి కార్యకలాపాలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రత్యేక అధికారిని 2014లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. గజ్వేల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయడంతో కొంత అభివృద్ధి జరిగింది. గత పది సంవత్సరాల్లో ఇద్దరు అధికారులతో గడా కొనసాగింది. మొదటగా ప్రత్యేక అధికారిగా హనుమంతరావు, రెండోసారి ముత్యంరెడ్డి ఇద్దరు అధికారులను నియమించి గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెందింది. గజ్వేల్లో మాత్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గెలపొందడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. నిన్న మొన్నటి వరకు ప్రత్యేక అధికారిగా ఉన్న ముత్యంరెడ్డిని వ్యక్తిగత అధికారిగా నియమించనున్నారు. గజ్వేల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముత్యంరెడ్డి చేరుకుంటారు. నియోజకవర్గంలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యే కేసీఆర్ సంబంధించిన అభివృద్ధి పనులను, ఫైళ్లను పరిశీలిస్తారు. ప్రస్తుత ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. గడను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. పదేళ్ల పాటు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించిన 'గడ' ఇక కనుమరుగు కానున్నది. ఇప్పటికే గడ కార్యాలయంలోని ఫర్నిచర్, రికార్డులతో పాటు వాహనాన్ని కలెక్టరేట్కు పంపించినట్లు తెలుస్తోంది. 2014లో గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్ గజ్వేల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశారు. మొదట ప్రత్యేకాధికారిగా అప్పటి ఆర్డీవో క్యాడర్ అధికారి అయిన ప్రస్తుత పంచాయతీరాజ్ డైరెక్టర్ హనుమంత రావు పనిచేయగా, పదోన్నతిపై 2018లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్గా బది లీపై వెళ్లారు. అనంతరం సిద్దిపేట ఆర్డీవోగా పనిచేస్తున్న ఏ. ముత్యంరెడ్డిని 'గడ' ప్రత్యేకాధికారిగా నియమించారు. ఆయన దాదాపు ఐదేళ్ల పాటు సేవలను అందించారు. కేసీఆర్, ముత్యంరెడ్డిని ప్రస్తుతం గడ రద్దు కావడంతో ప్రతిపక్ష నేతగా ఎన్నికైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓఎస్డీగా సేవలను అందించనున్నారు. ఇకపై ఆయన గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబా టులో ఉండాలని కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది. కాగా 'గడ' రద్దు కావడంతో ఇప్పటివరకు గడ పరిధిలో జరిగిన పనులు, వాటికి సంబంధిం చిన బిల్లులు సిద్దిపేట కలెక్టరేట్ నేరుగా బదిలీ కానున్నాయి.



జోడో యాత్రతో మోడీకి ఎందుకు భయం?

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



నవతెలంగాణ- గజ్వేల్

భారత్ జోడో న్యాయ యాత్రను చూసి ప్రధాని మోడీకి ఎందుకు భయం పట్టుకుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్రను అడుగడుగునా అడ్డుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. బీజేపీ అట్టడుగునా అడుక్కోవడం చూస్తుంటే రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణను చూసి బీజేపీ భయపడుతుందని, రాహుల్గాంధీ న్యాయయాత్ర ముఖ్య ఉద్దేశం కూడా యాత్ర పేరులోనే స్పష్టంగా ఉందన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలపై విద్వేష రాజకీయాల నుంచి దేశ ప్రజలను రక్షించడానికి ప్రజలను చైతన్య పరుస్తూ యాత్ర చేస్తున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాలుగా దేశంలో పెరిగిపోయిన అన్యాయాలు బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను ప్రజలకు వివరిస్తున్నారు. బీజేపీకి ప్రజాస్వామ్యంపై గాంధీయిజంపై అంబేద్కరిజంపై ఉన్న విద్వేషం నుంచి ప్రజలను కాపాడటానికి చేస్తున్న ప్రయత్నం సఫలీకృతం అవుతోందన్నారు. రాహుల్గాంధీ యాత్రను బీజేపీ అడ్డుకుంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజల మిమ్మల్ని ఆదుకుంటారని అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు జూపల్లి లక్ష్మణ్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాగమొళ్ళ మల్లేశం, కొడకల్లా బాలు ,అజీమ్, బాలాపూర్, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్కు మోక్షం

- - 56 వేలకుపైనే అప్లికేషన్లు



నవతెలంగాణ-గజ్వేల్

మున్సిపాలిటీల్లో ఎస్ఆర్ఎస్ (లే-అవుట్ రెగ్యుల రైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ జోరుగా సాగుతోంది. మూడేళ్లుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు ఇతర మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్లో ఉండటం వల్ల దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. సిద్దిపేట జిల్లాలో 56 వేల పైగా ఆయా మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్నాయి. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో 56 వేలకుపైగా దరఖాస్తులు పెండింగ్లో ఉండగా రెండు నెలలుగా మున్సిపల్ యంత్రాంగం వీటి పరిష్కారంపై దృష్టి సారించింది. ఈ మేరకు 25 శాతానికిపైగా అప్లికేషన్లు పరిష్కరించి దస్త్రాలను సైతం పంపిణీ చేశారు. గజ్వేల్ జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీల్లో ఏర్పాటుచేసిన వెంచర్లలో చాలా వరకు నిబంధనలు పాటించలేదు. పార్కు కోసం వెంచర్లో పది శాతం భూమి, అలాగే 30 ఫీట్ల మేర రోడ్లకు వదిలిపెట్టలేదు. పేద, మధ్య తర గతికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ క్రమంలోనే ప్లాట్ల క్రమబద్ధీ కరణకు 2020 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఎల్ఆర్ ఎస్ ఆయా మున్సిపాలిటీల నుంచి దరఖాస్తులు పెద్ద ఎత్తున వచ్చాయి. ఇంతకాలం అనధికారిక లే-అవుట్లలో ఉన్న సామాన్యులంతా క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు అందించారు. సిద్దిపేట మున్సిపాలిటీలో 32 వేలు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్లో 11వేలు, దుబ్బాకలో 2,900, హుస్నాబాద్ 3,500, చేర్యాలలో మరో 6,750 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 56వేలకుపైనే అప్లికేషన్లు వచ్చాయి. రూ.వెయ్యి ప్రాథమిక ఛార్జితో దరఖాస్తు అందజేశారు. మూడేళ్లుగా పరిష్కార ప్రక్రియ పెండింగ్లో ఉంటూ వచ్చింది. రెండు నెలలుగా మున్సిపల్ యంత్రాంగం ఎస్ఆర్ఎస్ దరఖాస్తులను గ్రూపింగ్, క్లస్టరింగ్ చేసే పనిని సమీక్షిస్తున్నారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ప్లాట్లను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉంటే ఎల్ఆర్ఎస్ పరిష్కారానికి చెల్లించాల్సిన చార్జీల వివరాలను దరఖాస్తుదారులకు సెల్ ఫోన్ సందే శాల రూపంలో తెలియజేస్తున్నారు. సుమారు 100 గజాలున్న ప్లాటును రెగ్యులరైజ్ చేసుకోవాలన్నా.. ప్లాటు రిజిస్ట్రేషన్ విలువ గజానికి రూ.2100 ఉంటే ఓపెన్ స్పేస్ ఛార్జీ, క్రమబద్ధీకరణ ఛార్జీ, నాలా కన్వ ర్షన్ చార్జీతోపాటు దరఖాస్తు చేసే సందర్భంలో చెల్లించే మరో రూ.వెయ్యి కలుపుకొని మొత్తంగా సుమారు రూ.28 వేలవరకు చెల్లించాల్సి ఉంటుంది. ప్లాటు విస్తీర్ణం, మార్కెట్ విలువ పెరిగేకొద్దీ చెల్లిం చాల్సిన మొత్తం కూడా పెరుగనుంది. సిద్దిపేట లాంటి ప్రధాన మున్సిపాలిటీల్లో మాస్టర్ ప్లాన్ పేరిట అదనపు ఛార్జీలు కూడా చెల్లించాలి. దరఖాస్తుల పరిష్కారం మూడు లాగిన్లలో చేప డుతున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన రెండుసార్లు, కమిషనర్ ఆమోదం మరోసారి లాగిన్ చేసి అప్లికేషన్లు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తున్నారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఈ అంశంపై పరిశీలన జరపగా... ఇప్పటివరకు 2వేలకుపైగా దరఖాస్తు లను పరిష్కరించి దస్త్రాలను పంపిణీ చేశారు. మిగతా మున్సిపాలిటీల్లోనూ ఈ ప్రక్రియ వేగంగా సాగుతోంది. కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఎల్ఆర్ఎస్ మోక్షం లభించింది.

మర్కుక్లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మర్కుక్

ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన మర్కుక్ పంచాయతీ కార్యాలయం వద్ద మెడిసిడి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో బీపీ, షుగర్ , కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 110మందికి షుగర్, బీపీ, టెస్టులు చేశారు,ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 30 మందిని రేఫర్ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భారతమ్మ వార్డు సభ్యులు, డాక్టర్లు సామ్రాన్ సింగ్, యశ్వంత్ కుమార్, అబ్దుల్, శ్రావ్య, మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి, నాగార్జున, అక్ష, తదితరులున్నారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధికార ప్రతినిధిగా దేవులపల్లి కృష్ణ



నవతెలంగాణ-నంగునూరు

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ టీఎస్ నంగునూరు మండల అధికార ప్రతినిధిగా మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి కృష్ణ నియమితులయ్యారు. సిద్దిపేట ప్రెస్క్లబ్లో జిల్లా అధికార ప్రతినిధి, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి దేవులపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శీనన్న చేతుల మీదుగా మండల అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా దేవులపల్లి కృష్ణ మాట్లాడుతూ నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు తూచా తప్పకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. మాదిగ జాతికి ఎక్కడ అన్యాయం జరిగినా ఎదిరించి పనిచేస్తానని మాట్లాడారు. తనకు అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్కు జిల్లా, మండల కమిటీకీ, సీనియర్ నాయకులకు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షులు చేర్యాల రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నరసింహులు, గ్రామ శాఖ అధ్యక్షులు దేవులపల్లి నాగరాజు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చెక్కలి రమేష్(45) గ్రామ పంచాయతీలో వాటర్మెన్గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మృతుని కుటుంబాని పరామర్శించి, రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బోయిని మల్లేష్, ఉప్పరి యాదగిరి, మేకల శ్రీనివాస్, మల్లేష్, బాలస్వామి తదితరులున్నారు.

అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామంలో చేయవలసిన అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, ఎంపీటీసీ కోల సునీత,మాజీ ఎంపీటీసీ జయపాల్ రెడ్డి,వార్డు సభ్యులు వి.జైపాల్ రెడ్డి, డి.శోభ, డి.గణేష్, టి.మాధవి,నాయకులు తుమ్మకోలు రవీందర్ రెడ్డి,దేవులపల్లి కనకయ్య, గ్రామస్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం క్యాలెండర్, సిద్దిపేట డైరీని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి.అనురాధ ఆవిష్కరించారు. కార్యక్రమానికి మర్కుక్ మండల వ్యవసాయాధికారి డా.నాగేందర్ రెడ్డి హాజరైయ్యారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుకులు ఎం. ప్రవీణ్ కుమార్ ,ప్రదానకార్యదర్శి టి.నాగేందర్ రెడ్డి, మోహన్, భోగేశ్వర, స్వామి, శేష శయన, గోవిందరాజు, గీత తదితరులున్నారు.

ఆర్టీసీ సమ్మె ఉద్యమ కేసులను ప్రభుత్వం కొట్టివేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట

ఆర్టీసీ కార్మికులు చేసిన సమ్మెలో ఉద్యమించిన వారిపై గత టీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసిందని, ఆర్టీసీ సమ్మెలో మోపిన కేసులను తక్షణమే కొట్టివేయాల పలు పార్టీల నాయకులు సీఎం రేవంత్రెడ్డిని కోరారు. ఆర్టీసి సమ్మెలో సిద్దిపేట జిల్లా కేంద్రంగా కార్మికుల పక్షాన ఉద్యమించి కేసులను ఎదుర్కొంటున్న పలువురు ఉద్యమకారులు బుధవారం సిద్దిపేట కోర్టుకు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ నాడు కక్షపూరితంగా వ్యవహరించి ఆర్టీసి సమ్మెలో పాల్గొన్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేసిందని ఆరోపించారు. కార్మికుల హక్కుల కోసం ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఉద్యమకారులపై మాజీ సీఎం కేసీఆర్ కేసులు మోపడం అప్రజాస్వామికమన్నారు. తక్షణమే కాంగ్రెస్ ఈ తప్పుడు కేసులను కొట్టివేస్తూ జీఓ విడుదల చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్, డిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తోడుపునూరి వెంకటేశం, డిటీఎఫ్ నేత చంద్రబాను, ఎబివిపి నాయకులు వంశీ, పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైవర్ లేనిదే గమ్య స్థలానికి చేరుకోలేం

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ బి.సురేఖ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రతినిత్యం మనం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సురక్షితంగా వెళ్లాలంటే వాహనాల ద్వారా ప్రయాణం చేయాల్సిందేనని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బి సురేఖ అన్నారు. బుధవారం డిపోలో డ్రైవర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనల్ని గమ్యస్థలానికి సురక్షితంగా తీసుకెళ్లేది డ్రైవర్లు మాత్రమే అన్నారు. డ్రైవర్లను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ఎంత పని ఒత్తిడి ఉన్నా డ్రైవర్లు మంచి ప్రావీణ్యంతో బస్సులు నడుపుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ట్రాఫిక్ పెరిగినా మెలకువలతో బస్సులను నడుపుతున్నారన్నారు. ప్రయాణికులను డ్రైవర్లకు గులాబీ పూలు ఇచ్చి సన్మానం చేశారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి 108 వాహనాలను చాకచక్యంగా నడుపుతూ మనుషుల ప్రాణాలను కాపాడుతున్న డ్రైవర్లు చక్రపాణిగౌడ్, బి కొండల్ రెడ్డి, టీ నర్సింలు, ఆర్ నర్సింలు, పి శ్రీనివాస్, బి రమేష్ గౌడ్, పి రాజు, ఏ కరుణాకర్, ఎస్ భాను, ప్రసాద్, జి స్వామిలను ఘనంగా సన్మానించారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టిఐ కనక లక్ష్మి, సందీప్, ఆర్టిసి సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 25 జనవరి 2024 | www.navatelangana.com

వాహనదారులకు అవగాహన

నవతెలంగాణ-చేర్యాల



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఆవరణలో రోడ్డు నిబంధనలపై వాహనదారులకు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అతివేగంగా వెళ్ళవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి. అశోక్ కుమార్, హెూంగార్డు రామేశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్, వాహనదారులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో బీడీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ విలీనం

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



ఏఐటీయూసీలో బీడీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్‌ను విలీనంచేస్తున్నట్టు ఆ సంఘం నాయకులు దీకొండ శ్రీనివాస్ తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, అధ్యక్షులు రంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దీకొండ శ్రీనివాస్ ఏఐటీయూసీలో చేరారు. ఇంటికి పోదామా కార్మికుల కర్షకుల తరఫున ఏఐటీయూసీ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. భవిష్యత్తులో సంఘం తనకు ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పినా సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, అంజగౌడ్, సత్యం ,రవి, నాగమ్మ, భారతి, జ్యోతి, పద్మ జ్ఞానసవ్వ తదితరులు ఏఐటీయూసీలో చేరారు.

బాలికలు తమ కాళ్లపై తాము నిలబడాలి

- ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సౌమ్య
- తిమ్మాపూర్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం

నవతెలంగాణ జగదేవపూర్

బాలికలు తమ కాళ్లపై తాము నిలబడాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి సౌమ్య అన్నారు. తిమ్మాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్వహించిన జాతీయ బాలిక దినోత్సవంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ జడ్జి సౌమ్య మాట్లాడుతూ నేటి కాలపు బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పురుషులతో సమాన అవకాశాల్ని, సమాన స్థాయిని అందుకోవాలని తెలిపారు. విద్యను ఆయుధంగా మలుచుకొని జీవితాలను బాగుపరచుకోవాలని తెలిపారు. విద్యాహక్కు చట్టం, సమాన పనికి సమాన వేతన హక్కు, పోక్సో చట్టం మొదలైన అంశాల మీద అవగాహన కల్పించారు. ఎస్సై చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి సమస్యలైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎమర్జెన్సీ నెంబర్లు విద్యార్థులు అందరికీ గుర్తుండాలని తెలియజేశారు. కార్యక్రమంలో జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్, సోషల్ వర్కర్ రంగాచారి, లీగల్ రిటైనర్ నెంబర్ రాజు, నరసింహ చారి, స్థానిక సర్పంచ్ లక్ష్మీ రమేష్, స్థానిక అడ్వకేట్ రామకృష్ణ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.వి ఉమాశశి అధ్యక్షత వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆఫీసర్స్ బి.కస్తూర్బా, డాక్టర్ జయరాజ్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ జి.అనిత బాలికలు విద్య అభ్యసించడం గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సీహెచ్ ఉమారాణి, దేవదాసు, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక



బాల్య వివాహాలను నిరోధించి బాలికలను రక్షిద్దామని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ కోరారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికలకు విద్య ప్రాముఖ్యత, బాలికల హక్కులు, బాల్యవివాహాలతో కలిగే నష్టాలను వివరించారు. అంతకు ముందు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెమెంటోలు అందజేశారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ స్వాతి, ఎస్ఐ వి.గంగరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అభివృద్ధికి బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదని ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రొటోకాల్ పాటించకుండా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం బాధాకరమన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవానికి వస్తున్న మంత్రి కొండ సురేఖ రావడానికి స్వాగతిస్తున్నామని తెలిపారు. కావాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రొటోకాల్‌కు విరుద్ధంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేరు నాలుగో స్థానంలో చేర్చడం సరైంది కాదన్నారు. ప్రొటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల నల్ల బ్యాడ్జీలను ధరించి టీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేయడంతో పాటు మంత్రి కార్యక్రమా నికి హాజరుకామని తేల్చి చెప్పారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ఎంపీపీ సాయిలు, లింగం, సత్యనారాయణ, దుర్గ రెడ్డి, ప్రసాద్, రాజు, మధు, నాగ రాజు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-మద్దూరు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ అన్నారు. మండలంలోని రేబర్తి గ్రామంలో బుధవారం గ్రామ ప్రజలకు సైబర్ నేరాల పట్ల ఏఎస్ఐ జిల్లా జగదీష్‌తో అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.గ్రామాలలో బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు తప్పనిసరి తమ తమ వాహనాలకు సంబంధించిన వాహన పత్రాలు అలాగే డ్రైవింగ్ లైసెన్స్ ప్రతి ఒక్కరి దగ్గర ఉండాలని ఆయన సూచించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయకూడదని.హెల్మెట్ తప్పనిసరి ధరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య కానిస్టేబుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొండపాక



టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో ఫిబ్రవరి 11, 12వ తేదీలలో సభలు జరుగుతాయని, సిద్దిపేట జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అంతరాలు లేని సమాన విద్య కోసం పోరాటం చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో విద్యారంగం వెనుకబాటుకు గురవుతోందని పేర్కొన్నారు.బోధన బోధనేతర ఉద్యోగుల ఖాళీలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. పదోన్నతులు, బదిలీలు నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు జి తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్ కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొనమల్ల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.మల్లిఖార్జున్, రాష్ట్ర కౌన్సిలర్లు జమీర్ మోహయుద్దిన్, గంగాభవాని, ఆర్ పద్మయ్య, వజ్రమ్మ ,జి.జానకి రాములు బి.రాజులు జె.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్ పొందాలి

నవతెలంగాణ కొండపాక



వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్ పొందాలని కొండపాక జూనియర్ కళాశాల అధ్యాపకులు సూచించారు. బుధవారం కొండపాక బాలుర బాలికల పాఠశాలతో పాటు సిరసనగండ్ల, దుద్దెడ, అంకిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఇంటర్ ప్రభుత్వ విద్య గురించి విద్యార్థులకు అధ్యాపకులు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇంటర్ విద్యను అందరూ విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అనుభవం ఉన్న బోధన సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వము ఇచ్చే స్కాలర్ షిప్, మెరిట్ స్కాలర్ షిప్ ఎంసెట్ ఉచిత శిక్షణ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవగాహన లేకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేరి వేలకు వేల ఫీజులను కట్టే అవసరం లేకుండా మండల కేంద్రంలో దగ్గర లో ఉన్న విశాలమైన వాతావరణం కలిగి అన్ని సౌకర్యాలు ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం లో చేరాలని అధ్యాపకుల బృందం సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శశిధర్ రెడ్డి, శ్రీలీల, రాములు అనిత, గాదె వెంకన్న, సత్యనారాయణ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో గ్రామపంచాయతీ కార్మికుడి మృతి



నవతెలంగాణ-మర్కుక్

గుంగెపోటుతో గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. మర్కుక్ గ్రామానికి చెందిన పెంబర్తి పెద్దరాజు(40) పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా అడిషనల్ డిఆర్డీవో కౌసల్యాదేవి, మర్కుక్ సర్పంచ్ భాస్కర్‌తో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల సహాయం అందజేశారు. సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ రూ.10 వేలు, మొర్సు శ్రీనివాస్ రెడ్డి రూ. 10వేలు, ఎంపిటీసి చైతన్య శంకర్ రెడ్డి రూ. 5వేలు, గ్రామపంచాయతీ కార్మికులు 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం డిఆర్డీవో కౌశల్య దేవి మాట్లాడుతూ ఆకస్మికంగా గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అందించడానికి కృషి చేస్తామన్నారు. పరామర్శించిన వారిలో ఎంపిటిసి చైతన్య శంకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మొర్స్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులున్నారు.

భూంపల్లి ప్రభుత్వ దవాఖాన పనుల పరిశీలన



నవతెలంగాణ-మిరు దొడ్డి

అక్బరుపేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలోని ప్రభుత్వ దవాఖాన పనులను సిద్దిపేట డిఎంహెచ్వో కాశినాథ్ రాష్ట ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, అసిస్టెంట్ డిఎంహెచ్వో శ్రీనివాస్, సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్లతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు.

నారుమడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-మర్కుక్

రైతులు బయోగులుకులను వాడుతున్నారని, ఈ గుళికలు కేవలం మొక్క పచ్చబడడానికి మాత్రమే తోడ్పడతాయని, ఎలాంటి పురుగు నివారణ చర్యలు చేపట్టదని, రైతులు ఈ బయో గులికులను వాడేటప్పుడు వ్యవసాయ అధికారి సూచనలు తీసుకోవాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాలలో వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో మోగి పురుగు ఎక్కువగా ఆశిస్తోందన్నారు. నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే ఈనిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయన్నారు. నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటలు కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వలన కాండం బలహీనం కావడం ఈ పురుగు ఆశించడానికి అనుకూలమన్నారు. యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుందని, రైతు సోదరులు నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా ఫిప్రోనిల్ 6 కిలోలు గులికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. అంకురం నుండి చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 యస్.సి 0.3 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలుపు పిచికారి చేయాలన్నారు.నత్రజనిని మూడు సమభాగాలుగా చేసి, నాటుకు ముందు దమ్మలోను, దుబ్బచేసే దశలోను, అంకురం దశలోను, బురదపదునులో మాత్రమే సమానంగా వెదజల్లి 36-48 గంటల తర్వాత పలుచగా నీరు పెట్టాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్, రజినీకాంత్ రైతులు తదితరులున్నారు.



రేబర్తి అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసేందుకు బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఎల్ పి ఓ వీరభద్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ప్రణాళికపై ప్రజల అభిప్రాయాలు సేకరించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను, నర్సరీ అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీ ఖాజామొయినుద్దీన్, ఉపసర్పంచ్ డాకురి లక్ష్మీ వెంకట రెడ్డి, వార్డ్ సభ్యులు చంద్రమౌళి,మల్లారెడ్డి,గోవిందు రాజు,అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి,నిర్మల, అనురాధ, ఆశ కార్యకర్తలు యశోద, కవిత, కనక లక్ష్మీ, ఏఎన్ఎం మలవొత్రి ఏఈఓ కల్పన, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, గ్రామ ప్రజలు,స్వయం సహాయక సంఘాలు అధ్యక్షులు జయమ్మ, సబితా తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి

- గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య

నవతెలంగాణ-కొండపాక

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు, బీమా డబ్బులు చెల్లించాలని విశ్వనాథ్‌పల్లి రవీంద్రనగర్ హనుమాన్ దేవాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మా కొమురయ్య మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 36 రోజుల సమ్మె చేశారని, వేతనాలు చెల్లించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులకు నాలుగైదు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ప్రమాదాలలో మరణిస్తుంటే వారికి బీమా సౌకర్యం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే కార్మికులకు బీమా సౌకర్యం కల్పించి స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ ప్రభుత్వమైనా కార్మికుల సమస్యలను పట్టించుకోని త్వరలో కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. గ్రామాలలో కార్మికులకు సబ్బులు నూనెలు చెప్పులు పనిముట్లు ఇవ్వడం లేదన్నారు వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరుట్ల నర్సింలు జాలిగామ ప్రభాకర్ నాయకులు తలారి ఐలయ్య తాటోజు మల్లేశం ఎల్లయ్య తలపాక లక్ష్మి జ్యోతి నాగవ కనకవ్వ తదితరులు పాల్గొన్నారు



కర్పూరీ టాకూర్‌కు భారతరత్న రావడంపై హర్షం

నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్



నవతెలంగాణ-సిద్దిపేట

కర్పూరీ టాకూర్‌కు భారతరత్న రావడంపై నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్, పట్టణ అధ్యక్షులు కొత్వాల్ చంద్రం హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో ఖాదరపుర నాయిబ్రాహ్మణ సంఘంలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, జననేత, జననాయక్‌గా పేరుపొందిన బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించడం నాయిబ్రాహ్మలకు చాలా సంతోషకరమన్నారు. కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి జాలిగామా విద్యాకర్, రాష్ట్ర ఉపాధక్షులు మొలంకల శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి, పట్టణ ప్రదాన కార్యదర్శి కొత్వాల్ కిషన్, జిల్లా మాజీ ఉపాధక్షులు అల్వాల స్వామి, కార్యదర్శి సింగిరాల శ్రీనివాస్, సింగిరాల కనకయ్య, మద్దూరు, దూల్‌మిట్ట ఉమ్మడి మండలాల అధ్యక్షులు కొండూరి సతీష్, అల్మాజిపురం వెంకటేశం, మిరుదొడ్డి వెంకటేశం, కొత్వాల్ శ్రీనివాస్, కొత్వాల్ నాగరాజు, ముత్యాల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

29న జిల్లాస్థాయి బాల బాలికల సాఫ్ట్ బాల్ సెలక్షన్స్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఈ నెల 29న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీ పాఠశాలలో సిద్దిపేట జిల్లా సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ ఉంటాయని సాఫ్ట్వేర్ జిల్లా అధ్యక్షులు కైలాసం తెలిపారు. 01-01-2006 తర్వాత జన్మించిన వారే అర్హులన్నారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్‌తో హాజరు కావాలన్నారు. వివరాలకు 7981923779లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్ బాల్ కార్యదర్శి రేణుక, పి ఏ టి వెంకటేష్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి



నవ తెలంగాణ- గజ్వేల్

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నాల కుమార్ మాదిగ అన్నారు. గజ్వేల్ కేంద్రంగా పాత మునిసిపల్ ఆఫీస్ వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగ పల్లి శ్రీనివాస్ పిలుపు మేరకు నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం సభ నిర్వహించారు. చలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా పొన్నాల కుమార్ మాదిగ మాట్లాడుతూ తరతరాలుగా దళిత కుటుంబాలు పారిశుద్ధ్య పనులను చేస్తున్నారని చెప్పారు. కార్మికుల శ్రమను గుర్తించి పర్మినెంట్ చేయాలన్నారు. ఫిబ్రవరి 29 ఇందిరా పార్క్ వద్ద జరిగే జయభేరి మహా సభకు అందరూ హాజరు కావాలన్నారు. సైదావ్వా, లక్ష్మి, ఐలవ్వ బచ్చాలి కుమార్, డి.కిష్టయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నవతెలంగాణ కొండపాక

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య అందుతుందని ఎంపీటీసీల ఫోరం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలం లకుడారం ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు మంచి విద్యా బోధనతో బాటలు వేసేది తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులను సమాజం గుర్తుంచుకుంటుందన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమే కానీ విద్యా బోధన విద్యార్థులకు ఎల్లకాలం గుర్తుంటుందన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రాజిరెడ్డి, రాజు, సంతోష్ లను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం జానకి రెడ్డి, కందూరి ఐలయ్య , సాయిలు ఉపాధ్యాయులు నర్సింలు, కనకయ్య, రామారావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థిని కర్నాల వరలక్ష్మి ఈ నెల 28న కర్ణాటకలోని షిమోగాలో జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. గతేడాది నవంబర్ లో సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ అండర్ -19 విభాగంలో తమ పాఠశాల పూర్వపు విద్యార్థిని వరలక్ష్మి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని వరలక్ష్మిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం శాలువా తో సన్మానించి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందజేశారు. ఎస్ఎంసి చైర్మన్ డివిటి ఏగొండ,ఉపాధ్యాయ బృందం,సి ఆర్ పి పలువురున్నారు.

దేశ సమగ్రత యువత చేతుల్లోనే



- పౌరులకు వజ్రాయుదం ఓటు
- వందశాతం పోలింగ్‌కు ఎన్నికల సంఘం కృషి
- ఓటరు నమోదు సవరణలకు నాలుగు ఫారాలు
- నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

నవతెలంగాణ-మెదక్

దేశ సమగ్రత, అభివృద్ధి కోసం పాలకులను ఎన్నుకోవడంలో ఓటు కీలకమైన పాత్ర పోషిస్తుంది. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధంవంటిది. అలాంటి ఓటు హక్కును సుమారు 30 శాతం ప్రజలు ప్రతి ఎన్నికల్లో సద్వినియోగం చేసుకోవటం లేదు. ఓటు ప్రాముఖ్యత, విలువ తెలియకపోవడమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. వందశాతం పోలింగ్ సాధించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తూ ఓటు ప్రాముఖ్యత, నమోదుపై కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారు. 1950 జనవరి 25వ తేదీన ఎన్నికల సంఘం ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రతి సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఎన్నికలపైనే ప్రజాస్వామ్య పటిష్టత ఆధారపడి ఉంటుంది. ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఓటర్ల చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎన్నికల సంఘం కీలకపాత్ర పోషిస్తూ రాజకీయ పార్టీలకు తలవంచకుండా స్వతంత్ర్యంగా విధులను నిర్వర్తిస్తుంది. కేంద్ర స్థాయిలో భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల సంఘాలు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాయి. ప్రజాస్వామ్యం మనుగడ ఓటరుపై ఆధారపడి ఉన్నందున ప్రభుత్వాలు ఓటర్లను చైతన్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

18ఏళ్లు నిండిన పౌరులందరికీ ఓటు హక్కు

18 ఏళ్లు నిండిన పౌరులందరికీ ఎన్నికల సంఘాలు ఓటు హక్కును కల్పించాయి. రాజకీయ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం యువతను భాగస్వాములను చేస్తూ ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంది. కేంద్ర ఎన్నికల సంఘం 2011 జనవరి 25వ తేదీన తొలిసారిగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గుర్తించింది. ప్రతి ఏటా ఇదే రోజున కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న యువతకు ఓటరు గుర్తింపు కార్డులను అందజేస్తుంది. ఈ సందర్భంగా 18ఏళు నిండిన యువతకు కొత్త ఓటు కల్పించడం, ఓటు సవరణ, ఓటు విలువ, ప్రాముఖ్యతను చాటి చెప్పేలా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతం కోసం ప్రతిజ్ఞ చేయిస్తుంటారు.

ఓటరు నమోదుకు అర్హులు

18 ఏళ్లు నిండిన యువతను అర్హులుగా గుర్తిస్తూ కొత్తగా ఓటు హక్కు కల్పించేందు ఎన్నికల సంఘం ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. కొత్తగా ఓటు హక్కు పొందాలంటే ఓటు నమోదుకు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, తల్లిదండ్రుల ఆధారంగా జనన ధ్రువీకరణ, అఫిడవిట్ ఆధారంగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుచేసుకోవాలి. ఆన్‌లైన్ ద్వారా పొందిన సంబంధిత పత్రాలను రెవెన్యూ అధికారులకు అందజేయాలి. దరఖాస్తు చేసిన 15 రోజుల్లోగా పొందుపర్చిన వివరాల ఆధారంగా పరిశీలించిన తర్వాత రెవెన్యూ అధికారులు ఓటరు కార్డును లబ్ధిదారులకు పోస్ట్ ద్వారా అందజేస్తారు లేదా మీ సేవా కేంద్రాల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఓటరు నమోదు ప్రక్రియ ఇలా:

కొత్త ఓటరుగా గుర్తింపు కార్డు కోసం, ఓటరు జాబితాలో పేరు లేకపోయినా వ్యక్తిగతంగా లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మొదటిసారి ఓటు నమోదు చేసుకునే వారు ఫామ్ 6 తీసుకోవాలి. ఇందులో మీ పేరు, చిరునామా, ఫోటోలు, ఫోన్ నంబరు, ఈమెయిల్ ఐడీ తదితర వివరాలు పొందుపరచాలి. ఆ తర్వాత సబ్‌మిట్ చేస్తే రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు రిజిస్ట్రేషన్ నంబర్ వస్తుంది. ఆ నెంబర్‌ను ఎలక్షన్ రిజిస్ట్రేషన్ అధికారికి చూపించి, అడ్రస్ ప్రూఫ్‌లు చూపించాలి. దరఖాస్తు పరిశీలన తర్వాత సంబంధిత అధికారులు ఇచ్చిన అడ్రస్ ఆధారంగా దరఖాస్తు దారుడి ఇంటికి వెళ్ళి పరిశీలిస్తారు. వెరిఫికేషన్ చేసిన తర్వాత గుర్తింపు కార్డును పోస్టు ద్వారా పంపిస్తారు లేదా మీసేవా కేంద్రాల నుంచి తీసుకోవచ్చు. రిజిస్ట్రేషన్, అసెంబ్లీ నియోజకవర్గం ట్రాక్ యువర్ స్టేటస్‌లో రిజిస్ట్రేషన్ నంబరు ఎంటర్ చెస్తే మీ అప్లికేషన్ స్టేటస్ చూపిస్తుంది.

ఓటరు నమోదు, సవరణల ఫారాలు:

ఫారం 6: ఓటు నమోదు చేసుకోని యువత(18 ఏళ్లు నిండిన వారు) కొత్త ఓటర్లు ఫారం.6 పూర్తి చేయాలి.

ఫారం 7: ఓటరు కార్డు తొలగింపు కోసం ఫారం. 7ను వినియోగించాలి. చనిపోయిన వ్యక్తుల పేర్లను తొలగించాలన్నా, ఇతర నియోజకవర్గానికి నివాసం మారిన వ్యక్తులు, ఇతర ప్రాంతానికి బదిలీ అయిన సందర్భంలో ఫారం.7 ను పూర్తిచేయాల్సి ఉంటుంది.

ఫారం 8: పేరు, చిరునామాల్లో మార్పుచేర్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు, ఓటరు పేరు, భర్త, తండ్రి పేరు సవరణకు ఫారం. 8 లో దరఖాస్తు చేసుకోవాలి.

ఫారం 8ఏ: ఒక నియోజకవర్గంలో ఓటు హక్కు ఉండి నివాసం, పోలింగ్ కేంద్రం చిరునామా మారినట్లయితే మార్పుల కోసం ఫారం. 8ఏ పూర్తిచేసి దరఖాస్తు చేసుకోవాలి.

నేడు ర్యాలీ

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 9:30 గంటలకు మెదక్ పోస్టాఫీస్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ బాలస్వామి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

భారతరత్న అవార్డుకు కర్పూరి ఠాగూర్ ఎంపిక పట్ల హర్షం

- తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జాలిగమ విద్యాకర్ నాయి

నవతెలంగాణ-గజ్వేల్

నాయి బ్రాహ్మ జన నాయక్ కర్పూర ఠాగూర్‌కు భారతరత్న అవార్డుకు ఎంపిక కావడం పట్ల గజ్వేల్ మండలం అహ్మదీపుర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జాలిగమ విద్యాకర్ నాయిహర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ జననాయక్ భారతరత్న అవార్డు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. భారతరత్న ప్రకటించినందుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల నుంచి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సోషలిస్టు నేతగా గుర్తింపు అత్యంత వెనుకబడిన తరగతుల్లోని నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కర్పూరి ఠాగూర్ 1970 డిసెంబర్ నుంచి 1971జూన్ వరకు సోష లిస్ట్ పార్టీ తరపున, 1977 డిసెం బర్ నుంచి 1979 ఏప్రిల్ వరకు జనత పార్టీ తరపున



ముఖ్యమం త్రిగా సేవలందించారన్నారు. బీహార్ రాష్ట్రానికి బ్రాహ్మణ నాయి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన గొప్ప నాయకుడన్నారు.

నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడికి ప్రశంసలు

నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయంలో కీలకపాత్ర పోషించినందుకుగాను మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శానగొండ శ్రవణ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విభాగంలో ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక ఇళ్లను సందర్శించి అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించి సందర్భంగా శ్రవణ్‌ను పార్టీ నాయకులు ప్రశంసించారు. బుధవారం హైదారాబాద్‌లోని గాంధీ భవన లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది,



రాష్ట్రాధ్యక్షుడు శివసేన రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్‌లు శ్రవణ్‌ను అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు.

సీసీసీ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం

నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని అందే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, అంగన్వాడీ పాఠశాలలో కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ అందే ప్రవీణ్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తారన్నారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారంలో సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలికల హక్కుల గురించి అవగాహనను పెంపొందించడం, బాల్య వివాహాలు, వివక్ష, బాలికలపై హింస వంటి సమస్యలపై పరిష్కరించేందుకుగాను జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి ఆడపిల్లకు సమాన అవకాశాలు, గౌరవం అందించడడానికి



గల ప్రాముఖ్యతను జనవరి 24 తెలుపుతుందన్నారు. బాలికలకు అవసరమైన జ్ఞానం, అవకాశాలను అందించడంపై, బాల్య వివాహాలు, పోషకాహార లోపం, లింగ ఆధారిత హింస నుంచి అరికట్టే విధంగా తగిన చట్టాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఉపాధ్యాయులు, రమ, బుధమ్మ, విద్యా ప్రకాష్ శివకుమార్, లక్ష్మణ్, అంజని కుమార్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

బైండ్ల భవనీయ సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా మిట్టపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా బచ్చలి బాలకిషన్

నవతెలంగాణ-చిన్నకోడూరు

బైండ్ల భవనీయ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రమైన చిన్నకోడూరులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి గణేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బచ్చలి బాబు హాజరయ్యారు. ఈ మేరకు బైండ్ల భవనీయ సంఘం జిల్లా అధ్యక్షుడు మారపాక శివ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భరత్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామాల్లో రేణుక ఎల్లమ్మ పట్నాలకు సంబంధించి ఒగ్గు పూజారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ దేవతల పూజారులైన బైండ్ల పూజారులకు మాత్రమే అమ్మవారికి పట్నాలు వేసే హక్కు ఉందన్నారు. ఇప్పటి నుంచి ఒగ్గు పూజారుల ఆగడాలను నియంత్రిస్తామని



వెల్లడించారు. బైండ్ల జాతి అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మండల కమిటీ గౌరవ సలహాదారులుగా బచ్చలి యాదగిరి, మిట్టపల్లి మహేష్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి అంజి, ప్రధాన కార్యదర్శిగా బచ్చలి బాలకిషన్, కార్యదర్శులుగా మిట్టపల్లి పర్శరాములు, మిట్టపల్లి భాను, కోశాధికారి మిట్టపల్లి నవీన్, సహాయ కార్యదర్శులుగా బచ్చలి అభిలాష్, మిట్టపల్లి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి రాజు, మిట్టపల్లి అశోక్, మిట్టపల్లి మహేష్, మిట్టపల్లి ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బైండ్ల సంఘం కుల పెద్ద మనుషులు నర్సయ్య, ఎల్లయ్య, కిషన్, వంశీ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గంగాడి మోహన్ రెడ్డిని బుధవారం బీజేపీ నాయకులు సన్మానించారు. బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మండలాధ్యక్షుడు కొలిపాక రాజులు మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి



శాలువ కప్పి జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం

నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జానకి రిషిత పుట్టినరోజు సందర్భంగా నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు అరవపల్లి హరికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ



బుక్క శివ, చకిలం రవి, దుర్గయ్య, నాగరాజు, రిషిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు కస్తూర్బా విద్యార్థినీలు

నవతెలంగాణ-గజ్వేల్

మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో జరిగే 36వ జూనియర్ నేషనల్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 25 నుంచి 28వ తేది వరకు జరిగే ఈ పోటీలలో తెలంగాణ తరపున బాలికల విభాగంలో గజ్వేల్ కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు కె.ధరణి, సెకండ్ ఇయర్ ఎం పి హెచ్ డబ్ల్యు పి. విద్యార్థిని అనూషలు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అనురాధ , పాఠశాల బృందం, పీఈటీ జ్యోతిలు అభినందించారు.

